**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:41 | మంగళవారం, సెప్టెంబర్ 2, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

» మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు
» మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ
» కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,సెప్టెంబర్1 :**
మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

మిగతాద్ది 2 లో

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం
# ఎగువన వర్షాలతో భారీగా వరదలు

» అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష
» అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబర్1**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిపై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ తో వీ.హెచ్.పీ. నేతల భేటీ



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత ఆర్గనైజింగ్ సెక్రెటరీ జనరల్ మిలింద్ పరాందే సోమవారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వి.హెచ్.పి. ప్రతినిధులు రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి, ధార్మిక ప్రచారం, సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ యేడాది జనవరిలో విజయవాడ వేదికగా నిర్వహించిన హైందవ శంఖారావం డిక్లరేషన్ గురించి వి.హెచ్.పి. నేతలు వివరించారు. ఈ సమావేశంలో వి.హెచ్.పి. అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, ఏపీ, తెలంగాణ క్షేత్ర కార్యదర్శి టి.సత్య రవికుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఒబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి వి.దుర్గా ప్రసాదరాజు పాల్గొన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి: ఏపీసీసీ చీఫ్ షర్మిల



2 లో



2 లో

## అలా చదివితేనే.. తెలంగాణలో లోకల్: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- సుప్రీంకోర్టు కీలక తీర్పు: తెలంగాణలో 9-12వ తరగతులు వరుసగా చదివితేనే లోకల్.
- హైకోర్టు ఆదేశాలు రద్దు - తెలంగాణ ప్రభుత్వానికి ఊరట.
- జీవో 33ని సమర్థించిన సుప్రీంకోర్టు.
- రాష్ట్రాలు తమ స్థానిక రిజర్వేషన్ నిబంధనలు చేసుకునే అధికారం ఉందని ధర్మాసనం అభిప్రాయం.
- విద్యార్థుల పిటిషన్లు డిస్మిస్.
- గత ఏడాది మినహాయింపు పొందిన వారికి ప్రయోజనం కొనసాగుతుంది.
- తీర్పు MBBS, BDS, UG కోర్సులకు వర్తింపు.

**ఢిల్లీ:**
తెలంగాణ లోకల్ రిజర్వేషన్ కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తెలంగాణలో వరుసగా 9,10,11,12 తరగతులు చదివితేనే లోకల్ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## నోటీసులపై మరో వారం
# గడువు కోరాం-కడియం



**హైదరాబాద్,సెప్టెంబర్1 :**
మాకు మరో వారం రోజుల గడువు ఇవ్వండి అని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు.

2లో..

## కాళేశ్వరం ప్రాజెక్టు
# అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

- సిబిఐ విచారణకు బిజెపి ముందునుంచే డిమాండ్
- ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
- 22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్



**హైదరాబాద్,సెప్టెంబర్1 :**
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్ బాధ్యత వహించాలని బిజెపినేత కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బిజెపి వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బిజెపి సిబిఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం బిఆర్ఎస్ ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు.

2లో..

# అసెంబ్లీకి రండి.. చర్చకు నేను సిద్ధం



- రక్తం పారించిన సీమలో నీరు పారించే సత్తా తెలుగుదేశం పార్టీది
- తెలుగు వారికి పెన్షన్ పరిచయం చేసింది ఎన్టీఆరే
- 30 ఏళ్ల క్రితం తొలిసారిగా సీఎం అయ్యా.. ఏనాడూ విశ్రమించ లేదు
- కూటమి గెలిచింది.. రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చింది
- తప్పు ఎవ్వరు చేసినా.. నిలదీసే ధైర్యం ప్రజల్లో రావాలి
- ప్రజా వేదికలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- దోబీ ఘాట్ సందర్శించి రజకులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి

2 లో

# అసెంబ్లీకి రండి.. చర్చకు నేను సిద్ధం

ఫేక్ ప్రచారం చేయడం కాదు.. అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట మండలం బోయినపల్లిలో సీఎం పర్యటించారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన సీఎం ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులతో మాట్లడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

### 11 మంది వైసీపీ నేతలు చర్చకు రావాలి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సిద్ధం, సిద్ధం అని ఎగిరిపడిన 11 మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చుకుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. సూపర్ సిక్స్ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలు.. బాబాయ్ హత్య, డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులకరాయి ఎపిసోడ్లు, పులివెందుల-ఒంటిమిట్ట ఎన్నికలు ఇలా దేనిపైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. రక్తం పారించిన సీమలో నీరు పారించే సత్తా తెలుగుదేశానిది. మహిళలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు.

### పింఛన్ల పంపిణీ దానం కాదు.. బాధ్యత

పింఛన్ల పంపిణీ దానమో, ధర్మమో కాదు. అది ప్రభుత్వాల బాధ్యత. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండుగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి చూశాం. లక్షా 65 వేలమంది అధికారులు కేవలం 3 గంటల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకూ దాదాపు రూ.42 వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. ఈ సెప్టెంబర్ నెలలోనే పింఛన్ల కింద 63,61,380 మందికి రూ.2,747 కోట్లు వెచ్చించాం. 1983లో ఎన్టీఆర్ రూ.



30తో పేదలకు పింఛనుకు శ్రీకారం చుట్టారు. ఆ రూ.30ని నేను 1995లో ముఖ్యమంత్రి అయ్యాక రూ.75కు పెంచాను. 2014 నాటికి రూ.200 ఉన్న పింఛన్‌ను మళ్లీ ఒకేసారి రూ.1,000కి పెంచాం. దివ్యాంగులకు రూ.1500 చేశాం. మళ్లీ 2018లో వృధ్యాప్య, వితంతు పెన్షన్‌ను రూ.2,000లకు, దివ్యాంగులకు రూ.3,000 చేశాం. ఐదేళ్లలో పింఛన్లు 10 రెట్లు, దివ్యాంగులకు 12 రెట్లు పెంచిన పార్టీ తెలుగుదేం అని సీఎం గుర్తు చేశారు.

### ఫేక్ పార్టీ.. ఫేక్ పింఛన్లు..!

గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు ఇచ్చారు. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని వారు మనపై విమర్శలు చేస్తున్నారు. అర్హులకు దక్కే సంక్షేమం.. అనర్హులకు దక్కవచ్చా..? అనర్హులకు పెన్షన్లు ఇచ్చిన వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. ప్రజలే నా బలం.. బలగం. ప్రజలు అండగా ఉంటే.. కొండలనైనా పిండి చేస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే భర్త చనిపోయిన నెలలోనే పింఛన్లు అందిస్తున్నాం. ఈనెలలో రూ.3.14 కోట్లతో కొత్తగా 7,872 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం అని సీఎం అన్నారు.

### ప్రజలకు నిలదీసే స్వేచ్ఛను ఇచ్చాం

2014-19లో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మన రాష్ట్రంలో చేశాం. 2019లో అప్పటి ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. ఐదేళ్లూ ప్రజలు మాట్లాడాలంటేనే భయపడే వారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చాం. ఎమ్మెల్యేలు అయినా సరే.. తప్పు చేశారని భావిస్తే.. నిలదీసేంత స్వేచ్ఛ ఇచ్చాం. ఇదే తరహాలో ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. నిలదీయాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

### రాళ్లసీమను రతనాల సీమ చేస్తున్నాం

రాళ్లసీమగా మారుతుందనుకున్న రాయలసీమను రతనాలసీమ చేస్తున్నాం. సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపైనే సోలార్ తయారుచేసే పరిస్థితి తెచ్చాం. పేదరికం నిర్మూలన కోసం వెలుగు తీసుకొచ్చాను. డ్వాక్రా, సాగునీటి , సహకార సంఘాలు ఏర్పాటు చేశాం. చెప్పినట్టే సీమకు కృష్ణాజలాలు తెచ్చాం. కియాతో అనంతపురం జిల్లా రూపురేఖలు మార్చేశాం. గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతుంటే సీమలో నీటి కోసం ఇబ్బందులు వస్తున్నాయి. వంశధార నుంచి గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేస్తామని సీఎం వెల్లడించారు.

### జిల్లాల విభజన సమస్యను పరిష్కరిస్తాం

రాజంపేటను అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. జిల్లాల విభజనలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరి చేస్తాం. రాజంపేట నియోజకవర్గం ప్రజలు ఎన్నికల్లో మాకు ఓటేయలేదు. కొన్ని కారణాల వల్ల రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు రాలేదు. అయినప్పటికీ రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. కూటమిని ఓడించారు. గెలిచిన వారిని చూసుకోవాలి.. వారి సమస్యలు తీర్చాలి. అభివృద్ధి చేస్తాను. 2014లో టీడీపీ ప్రభుత్వమే ఒంటిమిట్ట శ్రీరాముడి ఆలయాన్ని అభివృద్ధి చేసింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### దోబీ ఘాట్ సందర్శన.. షెడ్లు నిర్మించాలని ఆదేశం

బోయనపల్లిలో దోబీ ఘాట్ ను సీఎం సందర్శించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై రజకులను అడిగి తెలుసుకున్నారు. దోబీ ఘాట్లలో షెడ్లు నిర్మించాలని రజకులు కోరగా వెంటనే వారు కోరిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక టీడీపీ నేతలు, అధికారులు

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి: ఏపీసీసీ చీఫ్ షర్మిల

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: గత వైకాపా, నేటి కూటమి ప్రభుత్వాలు కలిసి అన్నమయ్య ప్రాజెక్టును 'అనాథ ప్రాజెక్టు'గా మార్చాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్నిర్మాణానికి దిక్కులేదన్నారు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదని మండిపడ్డారు. ఐదు గ్రామాలు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు.

"గత సీఎం జగన్ రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావుడి తప్పా ప్రాజెక్టును కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో మూడేళ్లు గడిపారే తప్ప తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హైలెవల్ కమిటీని ఏర్పాటు చేస్తాం, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ చేసింది ఏమీలేదు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ప్రాజెక్టు కడతామని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. రాజంపేటకు రెండు సార్లు వచ్చిపోయినా ప్రాజెక్టు పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్టు నిర్మాణంపై దిశా-నిర్దేశం లేకపోవడం శోచనీయం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలి. సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి. కాంగ్రెస్ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం"అని షర్మిల అన్నారు.

కడప పర్యటనకు వచ్చిన ఏపీసీసీ చీఫ్ షర్మిలను చూసేందుకు ఓ దివ్యాంగుడు కర్నూలు నుంచి వచ్చాడు. ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశాడు. ఆ ఫొటోను షర్మిల సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అభిమానానికి అంగవైకల్యం అడ్డు కాదని తమ్ముడు సంజీవ్‌ను చూస్తే అర్థమవుతోందన్నారు. వైఎస్సార్ మీద తమ్ముడికి ఉన్న ప్రేమ కనిపించిందని చెప్పారు. తమలాంటి దివ్యాంగుల జీవితాల్లో వికాసం రావాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, వైఎస్సార్ సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని తమ్ముడు చెప్పిన మాటలు నూతన ఉత్తేజాన్ని కలిగించాయని పోస్టులో పేర్కొన్నారు.

## హైకోర్టులో మరోమారు కెసిఆర్‌రు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది.కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎం-క్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్‌ఎస్‌దే బాధ్యత

మొదటిపేజీ తరువాయి

నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగికరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఒఆర్ఆర్ టోల్ -టెండర్లపై కాంగ్రెస్ సిట్ ను ప్రకటించిందని, అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్ లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22నెలలు ఎందుకు ఆలస్యం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీ-ఆర్ భుజాలు తడుముకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు. అన్ని ఆధారాలను రేవంత్ రెడ్డి సీబీఐకు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ సంపను

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. ?కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అలా చదివితేనే.. తెలంగాణలో లోకల్: సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి

దీంతో, తెలంగాణ లోకల్ రిజర్వేషన్ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. ఈ సందర్భంగా వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందన్న తెలంగాణ ప్రభుత్వ జీవో నెంబర్-33ని సుప్రీంకోర్టు సమర్థించింది. స్థానిక రిజర్వేషన్ల అంశంపై ప్రతి రాష్ట్రానికి నిబంధనలను తయారు చేసుకునే అధికారం ఉందని కోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదించింది. వాదనలను ధర్మాసనం ఒప్పుకుంది. ఈ అంశాన్ని సవాల్ చేసిన విద్యార్థుల పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. అయితే గత ఏడాది ఇచ్చిన మినహాయింపుతో ప్రయోజనం పొందిన విద్యార్థులను అలాగే కొనసాగించాలని ధర్మాసనం సూచించింది. కాగా, ఎంబీబీఎస్, బీడీఎస్, యూజీ కోర్సులకు లోకల్ కోటా రిజర్వేషన్ తీర్పు వర్తించనుంది.

## నోటీసులపై మరో వారం గడువు కోరాం-కడియం

మొదటిపేజీ తరువాయి

కడియం శ్రీహరి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ నుంచి తమకు నోటీ-సు వచ్చింది వాస్తవమేనని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదీలోగా నోటీసుకు సమాధానం ఇవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. అయితే ఈ గడువు సరిపోదని, ఈ గడువు తర్వాత కూడా తమకు అదనంగా మరో వారం రోజుల సమయం ఇవ్వాలని కోరగా అందుకు స్పీకర్ సమ్మతించారని ఆయన చెప్పారు. ఈ గడువులో తాము సమాధానం ఇస్తామని కడియం తెలిపారు.పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలోని పదవ షెడ్యూలు ప్రకారం ఫిరాయించిన ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఒకవైపు స్పీకర్‌కు నోటీ-సు ఇవ్వడం, మరోవైపు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలాఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీ-వల ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సమాధానం తెలియజేయాలంటూ నోటీసు పంపించారు.




# పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో గల ముదిరాజ్ కుల దేవత శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్, ముదిరాజ్ సంఘం నాయకులు పెంట నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ముదిరాజ్ కులస్తులు ఎక్కువగా ఉన్న ఆలయ అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి పట్టణంలోని అన్ని వార్డులనుండి ఇద్దరు ముగ్గురు చొప్పున ఒక సమన్వయ కమిటీ ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కమిటీని ఈనెల 14వ తేదీన ఎన్నుకోనున్నట్లు ముదిరాజులందరూ ఆ సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో వార్డు ల ముదిరాజ్ నాయకులు ఇట్టబోయిన గోపాల్, సాదు విజయకుమార్,కొలుపుల వివేకానంద, పిట్టల బాలారాజు ఎనబోయిన జహంగీర్, నీల శ్రీనివాస్, గుర్రాల మల్లేష్, యాట నాగరాజు, ఉడుత భాస్కర్, శాగంటి నరసింహ,డొప్ప వెంకటేష్, కొలుపుల నాగరాజు, జరిగే శంకర్, కృష్ణ, కూర శేఖర్, గుర్రాల శివ నాగేందర్, కనుక బాలరాజు, మంద నర్సింగ్, చంద్రశేఖర్, బండి మహేష్ పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో వినాయక మండపాల సందర్శన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్‌వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి.మండపాల్లో భక్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా సాగాలి.ప్రజలతో కలిసి పనిచేస్తేనే సమాజం ముందుకెళ్తుంది.యువత సమాజ సేవలో, అభివృద్ధి మార్గంలో ముందుండాలి. పర్యావరణాన్ని కాపాడుతూ,పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి అని అన్నారు.అలాగే మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, శుభ్రత పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు, యువకులు, సంఘ ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిద్రమత్తు వీడని మధిర మున్సిపల్ అధికారులు

- ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందించని మున్సిపల్ అధికారులు.
- అండర్ డ్రైనేజీ పనులు వల్ల ఇబ్బందిలు పడుతున్న
- మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

జనసముద్రం న్యూస్ మధిర :



మధిర పట్టణంలోనే ఎన్జీవోస్ మొదటి బజార్లో డ్రైనేజీ కోసం రోడ్డు మధ్యలో త్రవ్వివాటిని పూసినా విచ్చలవిడిగా బురద పేరుకొని పోతూ ఉన్నది వర్షాలు రావడం ద్వారా ఆ మట్టి మొత్తం కూడా పేరుకొని పోయి ఎక్కడ నీళ్లు అక్కడ నిలిచిపోవడం ద్వారా వాహనదారులకు బాటసారిలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది ఈ మురికి నీటి ద్వారా పందులు బెడద ఎక్కువగా ఉంటుంది దోమల బెడదతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు ఆఇబ్బందులతో ప్రజలు అనేక రోగాలకు బారిన పడుతూ ఉన్నారు. కాబట్టి దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క రహదారిని బాగు చేయించవలసిందిగా ఎన్జీవో మొదటి బజారు వాసులు అధికారులకు విన్నవించుకుంటున్నారు చాలామంది ప్రజలు వాహనదారులు క్రిందబడి అనేక దెబ్బలు తగిలి అనేక రకాలుగా బాధలు పడుతున్నారు ప్రజల యొక్క బాధలను ఆలకించి సంబంధిత అధికారులు తక్షణమే దీనిపైన చర్యలు తీసుకోవాలి.

# దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అద్వర్యం బైక్ ర్యాలీ

- అపర భగీరథుడు కేసీఆర్, కాళేశ్వరంపై విష ప్రచారం చేసి
- ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రల
- కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరంను కాపాడుకుంటాం.
- కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంను శాశ్వతంగా మూసేసే ప్రయత్నం చేస్తున్నాయి.
- మేడిగడ్డను కూలగొట్టి బనకచర్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది.



- తెలంగాణ రైతన్నల వరప్రదాయిని అయిన కాళేశ్వరంను కాపాడుకోవడానికి బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం
- దేవరకొండ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు.టి వి ఎన్. రెడ్డి

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్. 1 నల్గొండ జిల్లా. దేవరకొండ

అపర భగీరథుడు కేసీఆర్, కాళేశ్వరంపై విష ప్రచారం చేసి ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రల చేస్తున్నారు అని దేవరకొండ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు.టి వి ఎన్.రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ లో భాగంగా కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సిబిఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించిన దానికి నిరసనగా దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలినిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరంను కాపాడుకుంటాం. అని ఆయన తెలిపారు.కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంను శాశ్వతంగా మూసేసే ప్రయత్నం చేస్తున్నాయి అని ఆయన అన్నారు.మేడిగడ్డను కూలగొట్టి బనకచర్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది.తెలంగాణ రైతన్నల వరప్రదాయిని అయిన కాళేశ్వరంను కాపాడుకోవడానికి బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బూట్ల పంపిణీ చేసిన గంగాధర మాజీ ఉపసర్పంచ్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్1 కరీంనగర్ జిల్లా గంగాధర



గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 50 జతల బూట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అనితకుమారి సమక్షంలో సోమవారం దాతలు తాజ మాజి ఉప సర్పంచ్ గాలిపెల్లి నాగలక్ష్మి శ్రీనివాస్ దంపతులు వితరణ చేశారు.ఈ సందర్భంగా దాతలు నాగలక్ష్మి శ్రీనివాస్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ ను అలవరచుకోవాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాతలు గాలిపెల్లి నాగలక్ష్మి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జి.అనితాకుమారి,మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ , బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, బిజెపి జిల్లా దళిత మోర్చా నాయకులు ఎం.వినయ్ సాగర్, సామంతుల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, కట్ల శ్రీనివాస్, వేముల రాములు, దేశెట్టి మల్లారెడ్డి, సామంతులు మహిపాల్, మడ్లపెల్లి రమణ, ఆకుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్



భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె షేర్ ఖాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేయి విరిగినందున భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,చందుపట్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ భల్గూరి మధుసూదన్ రెడ్డి,నాయకులు సాబన్కార్ వెంకటేష్,పడాల వెంకటేశ్వర్లు,బోడపట్ల కృష్ణారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు చుక్క పద్మయ్య,చింతల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు సందర్భంగా భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణంలోని ఆజాద్ రోడ్లో భవాని యూత్ అసోసియేషన్ గణనాథుని దగ్గర మాజీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన అన్నదానానికి వచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన పట్టణ సీఐ రమేష్ ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు వాడిచర్ల కృష్ణ, బీసుకుంట్ల సత్యనారాయణ , కూర శివ భవాని యూత్ అధ్యక్షులు చుంచు హరీష్ మరియు యూత్ సభ్యులు భక్తులు కాలనీ వాసులు పాల్గొన్నారు..

# కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణల పై నిరసన రాస్తారోకో....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణల పై నిరసన ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో జగ్జీవన్ రామ్ చౌరస్తా లో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాస్తా రోకో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ఎస్ పార్టీ



నాయకులు ఈ కార్యక్రమంలో, భువనగిరి మాజీ శాసనసభ్యులు శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి ,ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద భిక్షమయ్య గౌడ్ . టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల,పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి హెూమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్



ఘట్కేసర్ మున్సిపల్ లోని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయకుడి మండపం ఎదురుగా సోమవారం రోజున జాగర్లముడి భవానీ శంకర్ పంతులుచే లోక కల్యాణం కోసం గణపతి హెూమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్ దంపతులు.ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు దంపతులు, సెక్రటరీ శశి ధరన్ దంపతులు,మాజీ వార్డు సభ్యులు సోమసాని రమేష్ దంపతులు,దంతాల అనిల్ కుమార్ దంపతులు,అబ్బగౌనీ నందగోపాల్ గౌడ్ దంపతులు,శివరాత్రి సురేష్ దంపతులు హెూమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,కాలనీ పెద్దలు దంతాల వెంకటయ్య,దంతూరి గోపాల్ గౌడ్,యూత్ సభ్యులు బర్ల సహదేవ్ ముదిరాజ్, కేశవపట్నం వంశీ కృష్ణ మోహన్, తరుణ్ ముదిరాజ్, సన్నీ, శ్రీను, అభిరామ్, మెంటు, అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కుంచం కృష్ణారావు సౌజన్యంతో హరిజనవాడ హైస్కూల్ కు మైక్ సెట్ వితరణ

జనసముద్రం న్యూస్ మధిర:






జిల్లా పరిషత్ హరిజనవాడ హైస్కూల్ మధిరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐర్ సి స్) సభ్యులు కుంచం కృష్ణారావు సౌజన్యంతో దాతలు కొత్తూరి రాజేష్, భార్గవి దంపతులు మహబూబాబాద్( యూఎస్ఏ) ఆర్థిక సహకారంతో పదివేల రూపాయల (10,000/) విలువగల మైక్ సెట్ ను (డి జె) హై స్కూల్ హెచెం విజయ శ్రీ గారికి అందించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారు గుండ్ల వెంకట లక్ష్మీ నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కాజా చక్రధరరావు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు, శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం అధ్యక్షులు గొండల సూర్యప్రకాశరావు, వాసవి క్లబ్ సీఎంఆర్ జిల్లా ఇన్చార్జి ఇరుకుల్ల సురేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద స్థానిక సమస్యల పై మహా ధర్నా.

- భూ నిర్వాయితులకు నష్టపరిహారం వెంటనే అందించాలి...
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు అమలను వెంటనే చేయాలని...
- రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ చేసి రైతులకు యూరియా దళారుల చేతికెళ్తున్న.





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నేడు సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద స్థానిక సమస్యల పై మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్యఅతిథి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి యువకులను మహిళలను వృద్ధులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఓటు చోరీ చేశారని, కేంద్ర ప్రభుత్వం సబ్సెంట్గా రాష్ట్రానికి యూరియా అందించిన రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ చేసి రైతులకు అందజేయకుండా దళారులకు అందజేస్తున్నారని తక్షణమే రైతులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు, జిల్లాలోని సమస్యలు అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు , ఇప్పటికి కూడా జిల్లా కేంద్రమైనటువంటి భువనగిరి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు కనీసం కాంగ్రెస్ నాయకులు జ్ఞానోదయం తెచ్చుకుని వెంటనే భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గొలుసుకట్టు విధానం ద్వారా ఆలేరుకు నీరు అందించాలని, బస్వాపురం ప్రాజెక్టు భూనిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని, యాదాద్రి భువనగిరి జిల్లాలోని లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని, మూసి ప్రక్షాళన చేపట్టాలని, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు కాలువ పనులు వెంటనే పూర్తి చేసి జిల్లా ని శష్యశామలం చేయాలని కోరారు, పెండింగ్ లో ఉన్న రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని, యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానికంగా ఉన్న కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మదర్ డైరీలోని రైతు సమస్యలను వెంటనే పరిష్కరించి వారి బిల్లులు విడుదల చేయాలని, హైదరాబాదు నుండి వరంగల్ కు వెళ్లే ప్రతి బస్సు భువనగిరిలో మరియు ఆలేరులో తప్పనిసరిగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అని, డిమాండ్ చేశారు. మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ , మాట్లాడుతూ సమస్యలపై ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాలు చేసి కొన్ని సాధించుకున్నాం, అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి,వట్టిపలి శ్రీనాస్ గౌడ్, పొత్తంశెట్టి రవీందర్, సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర రావు, వేముల అశోక్,పడమటి జగన్ మోహన్ రెడ్డి,తరుణ్ రెడ్డి, నర్లనర్సింగ్ రావు, యెన్నం శివకుమార్ రచ్చ శ్రీనివాస్ గూడూరు గోపాల్ రెడ్డి సుర్వి శ్రీనివాస్,,జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, గూడూరు నారోత్తం రెడ్డి,పట్నం శ్రీను, వేముల నరేష్, కొప్పుల యాదిరెడ్డి,కాదురీ అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, వైజయంతి, లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి,కమిటీ కరి కృష్ణ, మెడికోటేష్, ఆకుతోట రామకృష్ణ, మంగు నర్సింహ్మ రావు, డి ఎల్ ఎన్ గౌడ్,రాజేందర్ రెడ్డి, బుగ్గ దేవేందర్, పట్నం కపిల్,మాధురి చంద్ర, నరేష్ నాయక్, రత్నపురం బలరాం, సురేష్ రెడ్డి, కుమారస్వామి,మహేశ్వరి, సుదర్శన్, కాశినాథ్, శ్రీధర్ రెడ్డి,మేకల రమేష్ ,నంద గాంగేశ్ ,వినోద్ , శ్రీనివాస్,రవీందర్, కుమార్ స్వామి, మణికంఠ, ఉడుత భాస్కర్, బట్టు క్రాంతి, వివిధ మండల లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాలుష్య రక్కసి కోరల్లో ఎదులాబాద్ చెరువు - లక్షలాది రూపాయల చేపల మృత్యువాత

- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదులాబాద్ మేడ్చల్ నియోజకవర్గం రాష్ట్ర ఖజానాకు డబ్బు అందించే ఖర్జానగా మారిన క్రమంలో ఇక్కడ ఏర్పాటు చేయబడ్డ పరిశ్రమలు,డంప్ యార్డులు వెదజల్లుతున్న కాలుష్యం ఈ ప్రాంత ప్రజల జీవితాలకు మరణ శాసనాలుగా మారుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి.చర్లపల్లి పరిశ్రమలు మరియు డంప్ యార్డ్ వల్ల వెదజల్లే కాలుష్యం కారణంగా ఎదులాబాద్ చెరువులో దాదాపు 30 లక్షల రూపాయల చేపలు మృత్యు వాత పడ్డ విషయం తెలుసుకొని చెరువును పరిశీలించారు.ఈ అంశంపై మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ తో వీడియో కాల్ ద్వారా పరిస్థితిని తెలియజేయడం జరిగింది.ఈ విధంగా ప్రతి ఏడు మత్యకార సోదరులు లక్షలాది రూపాయల నష్టం జరగడం మరియు ఈ కలుషిత నీటి వల్ల పశువుల పాలు కూడా కలుషితం అవుతూ రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు అని ఆయన పేర్కొన్నారు. పాలకులుగా ఉన్న పార్టీలు మరియు ఎమ్మెల్యేలు మాత్రం మొద్దు నిద్రను ప్రదర్శిస్తూ ఈ ప్రాంత ప్రజల ఉసురు పోసుకుంటున్నారు. ప్రభుత్వం లక్షణమే ఈటిపి (ఎఫ్లుయేంట్ ట్రీట్మెంట్ ప్లాంట్) ఏర్పాటు చేసి ఈ కాలుష్య జలాలను శు ద్ధిచేయాలి మరియు కాలుష్య పరిశ్రమలను ఇక్కడ నుండి తరలించాలి. ఈ కార్యక్రమంలో మండల మత్సకార్యుల ప్రెసిడెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్, మండల కార్యదర్శి రమేష్ నాయుడు మరియు బాధిత మత్సకార్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యాలయంలో విలేకరుల సమావేశం...

- బిసి రిజర్వేషన్ పై తెలంగాణ రోల్ మోడల్ గా...
- తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించడం చారిత్రక అసెంబ్లీలో 42% బిసి బిల్లు ఆమోదం .. భానసంచ కాల్చి హర్షం వ్యక్తం చేశారు...
- బిసి రిజర్వేషన్లపై టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ద్వంద వైఖరి
- గల్లీలో జై...ఢిల్లీలో నై....





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి జిల్లా కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టిపిసిసి కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్, పోత్నక్ ప్రమోద్ కుమార్, డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కామెంట్స్ భువనగిరి పట్టణంలోని 1.అసెంబ్లీలో 42% బిసి బిల్లు ఆమోదం చారిత్రాత్మకమైనది. 2. బిసి రిజర్వేషన్లపై టిఆర్ఎస్ బిజెపి పార్టీలు గల్లీలో జై...ఢిల్లీలో నై.... 3.బీసీ బిల్లుతో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచింది. 4. డిక్లరేషన్ ఒకటే కాదు... డెడికేషన్ ఉండాలి 5. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు కల్పించడం విప్లవాత్మకమైన ముందడుగు 6. తెలంగాణలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచింది 7. రాజ్యాంగబద్ధతకు కల్పించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది. 8. కెసిఆర్ బీసీల వ్యతిరేకి 9. బిజెపి పార్టీ ముస్లింల పేరుతో సాకుతో బీసీ బిల్లుబిల్లు వ్యతిరేకిస్తుంది 10. 42 శాతం బీసీ బిల్లు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ లంతా సంబరాలు జరుపుకుంటున్నారు. 11. రాహుల్ గాంధీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్లపై చేసిన పోరాటం అమోఘం 12. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల హామీని నిలబెట్టుకున్నారు. 13. కెసిఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు మరణ శాసనం రాశారు. 14. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సూత్రాలకు కట్టుబడి ఉంది. 15. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ బిల్ ఆమోదానికి కృషి అభినందనీయం 16. బిల్ ఆమోదంతో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్దా కాంగ్రెస్ పార్టీ బాణాసంచాలు కాల్చి సంబరాలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ సేవాదళ్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాజీ కౌన్సిలర్ సల్లావుద్దీన్ మార్కెట్ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్ సేవాదళ్ అధ్యక్షులు డా కూరి ప్రకాష్ మాజీ ఎంపిటిసి మోహన్ బాబు ఎలగండ్ల సుధాకర్ గుమ్మడిరమేష్, సిరికొండ శివకుమార్, జిల్లా కార్యదర్శి నుంచు నాగయ్య మైనార్టీ సెల్ నాయకులు ఎండి తయర్ బట్టు సందీప్ ఆదర్శ సంఘం అధ్యక్షులుములుగు లక్ష్మయ్య కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ ధర్మశాల చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి నల్ల మాస రవి బ్లాక్ అధ్యక్షులు బత్తిని జితేందర్ జిల్లా కార్యదర్శి సోమ రవీందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఏడుమాకుల మహేష్ తొక్క పురం ఎన్ఎస్ఐ నాయకులు చందు సర్పంచులు మాజీ చైర్మన్లు కార్యకర్తలను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు మధిర పట్టణంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన తాంగిరాల స్వామ్య



**జన సముద్రం న్యూస్ మధిర:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌ మ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, ఖమ్మం జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కుంచం కృష్ణారావు

# భక్తిశ్రద్ధల మధ్య నిమర్జనం



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 01:**
వెంకటాపురం మండలంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా పూర్తయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగిన పాంచరాత్రి వేడుకల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దేవాలయ ప్రాంగణం భక్తిరసపూరిత వాతావరణంగా మారింది. అర్చకులు వేదమంత్రాల మధ్య గణపతికి మహాపూజలు నిర్వహించగా, అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. లడ్డూ వేల పాట 23వేల రూపాయలకి అడపా శ్రీరాములు దక్కించుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సవాల్లో చురుకుగా పాల్గొని భక్తి భావనతో గడిపారు. సోమవారం జరిగిన నిమర్జన వేడుకలో గ్రామ యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. “గణపతి బప్పా మోరియా” నినాదాలతో రామాలయం నుండి గ్రామ వీధుల గుండా వినాయకుడి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్లారు. వందలాది భక్తులు కేరింతలతో స్వామిని ట్రాక్టర్ మీద నిమర్జన స్థలానికి తీసుకెళ్లి ఘనంగా నిమర్జనం చేశారు.

# జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
జాతీయ మానవ హక్కుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు మండలానికి చెందిన గడ్డం నాగరాజు నియమిస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి సోమవారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఎండి యాసీన్, రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మానవ హక్కుల కోసం నిరంతర కృషి చేస్తానని తెలిపారు.

# వైభవంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రులు

- అన్నదానం, కుంకుమార్చనలు



**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 1: ( కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. భాద్రపద శుద్ధ చవితి రోజున గణేష్ మండ పాలను ఏర్పాటు చేసి పెద్ద పెద్ద వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. దేవాలయం సమీపములోనూ ముఖ్య కూడళ్ళ వద్ద అలంకృత మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, నిత్యం పూజా కార్యక్రమాలతో కోలాహలంగా జరుగుతుంది. విద్యుత్ కాంతి దీపాలతోనూ వినూత్న రీతిలలో మండపాల అలంకరణలో పోటీలు పడి సుందరంగా తీర్చేదిద్దుతున్నారు. అది సోమవారాల్లో అన్నదానం కార్యక్రమాల్ని నిర్వహించారు. పెరియాల రాజేశ్వరరావు రజిత దంపతులు స్థానిక పోచమ్మ వీధిలోని వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. సోమవారం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొన్నది.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్**
ఆలేరు పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ పార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ పాకంటి శ్రీనివాస్ ని వారి నివాసంలో పరామర్శించారు. సోషల్ మీడియా నాయకులు కటకం బాలరాజుని వారి నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,రమణ రెడ్డి,పతి వెంకటేష్,బేతి రాములు,ప్రశాంత్,జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ బిల్లులకు శాసనసభ ఆమోదం లభించడం పెద్దపండుగ

- డోలు వాయించి.. సంబరాల్లో పాల్గొన్న రాజేందర్రావు..

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్1

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితి నిబంధన ఎత్తివేస్తూ.. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పురపాలక చట్ట సవరణ పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఏకగ్రీవంగా ఆమోదించడం బీసీలకు పెద్ద పండుగ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సంబురాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డప్పు వాయించి సంబరాల్లో ఉత్సాహంగా రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు శాసనసభలో ఆమోదం లభించడంతో బీసీలకు మంచి జరిగే సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు విద్యాపరంగా ఉద్యోగ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు పోతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే వెనక్కి తగ్గే ప్రసక్తే ఉండదని ఇచ్చిన మాటకు కట్టుబడి రిజర్వేషన్లు అమలు చేస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనమే 42% రిజర్వేషన్లు అమలుకు కృషి చేయడమే నని పేర్కొన్నారు.

## తుంగతుర్తి గిరిజన గురుకులంలో ....విద్యకు నోచుకోని విద్యార్థులు.

- మూడు నెలలు గడుస్తున్న ఇంటర్ విద్యలో అందుబాటులోకి రాని అధ్యాపకులు
- ఇంటర్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, తెలుగు ఎకనామిక్స్ అధ్యాపకులు లేరు.
- మేము ఏం పాపం చేశామంటున్న గిరిజన ఇంటర్ విద్యార్థులు

తుంగతుర్తి సెప్టెంబర్ 1(జన సముద్రం న్యూస్)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి గిరిజన గురుకుల కళాశాలలో మూడు నెలలు గడిచిన నేటి వరకు పూర్తిస్థాయిలో అధ్యాపకులు అందుబాటులోకి




రాకపోవడంతో, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు ఇంటర్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన గురుకులంలో మహిళ అధ్యాపకుల కోసం జిల్లా అధికారులు పేపర్లో ప్రకటనలు చేసినప్పటికీ, నేటి వరకు ప్రధాన సబ్జెక్టులకు అధ్యాపకులు రాకపోవడం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా మారింది. గత పది సంవత్సరాల నుండి ఇంటర్ విద్యార్థులకు పురుష అధ్యాపకులు కూడా బోధించేవారు. ప్రస్తుతం ప్రభుత్వంలో గిరిజన గురుకుల ఆర్ సి ఓ తీసుకున్న నియంత పాలనతో, పురుష అధ్యాపకులు లు కనుమరుగైపోయారు. మహిళ అధ్యాపకులుకావాలని ప్రకటన చేస్తే ఎవరు రాకపోవడంతో నేడు ప్రధాన గ్రూపులు బోధించడానికి అందుబాటులోకి లేరు. దీనితో క్లాసుల్లో చెప్పేవారు లేక కాలం గడిచిపోయి మూడు నెలలు దాటింది. మా చదువులు ఇంతేనా మా బ్రతుకులు ఇంతేనా అని ఇంటర్ విద్యార్థులు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే కనీసం పర్యవేక్షణ లేని జిల్లా ఆర్టీసి పై విమర్శలు వస్తున్నాయి. తక్షణమే గిరిజన విద్యార్థుల ప్రయోజనాల దృష్ట ఇంటర్ ప్రధాన సబ్జెక్టుల బోధించడానికి అవసరమైతే ప్రస్తుతం పురుష అధ్యాపకులను తీసుకొని.. విద్యార్థులకు అందుబాటులోకి విద్య ను తేవాలని పలువురు విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు. ప్రస్తుతం ఇంటర్ కళాశాలలో 120 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటికి ఫిజిక్స్, కెమిస్ట్రీ, తెలుగు ,ఎకనామిక్స్ బోధించే అధ్యాపకులు లేరు ప్రభుత్వం గమనించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## కెసిఆర్ పై ఆరోపణలు సరికాదు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా,గాదరి కిషోర్ కుమార్

సెప్టెంబర్ 1 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి గోదావరి జలాలతో అభిషేకం చేసి అనంతరం తుంగతుర్తి మెయిన్ రోడ్డు పై ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కేసీఆర్ పై ఆరోపణలు అసత్య చేస్తున్నారని దుయ్యబట్టారు కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి రైతాంగానికి నీరు అందిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం మోసం అని తెలివి తక్కువ దద్దమ్మలు అని తెలిపారు కేసీఆర్ పై ఆరోపణలు అసత్య



ప్రచారాలు వ్యక్తం చేస్తే ఊరుకునేది లేదని అయన హెచ్చరించారు ధర్నా లో పాల్గొని ప్రభుత్వం కు బుద్ధి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు అనంతరం తుంగతుర్తి లో ఎస్ సి కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి పూజ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో... మాజీ జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు వివిధ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఉప్పలయ్య సోమేష్ గౌడ్ మాజీ ఎంపీపీ గుండగాని రాములు శ్రీశైలంవిద్యార్థి నాయకులు సంతోష్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని శ్రీను రమేష్ వెంకన్న లతీఫ్ నాయకులు తడకమల్ల రవి కుమార్ రమేష్ మల్లికార్జున భిక్షం కొండగడుపుల వెంకటేష్ బొజ్జ సాయికిరణ్ మార్కెట్ కమిటీ చైర్మన్లు మాజీ ఎంపీటీసీలు సర్పంచ్ లు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సి పి యస్ రద్దుచేసి ఒ పి యస్ ను పునరుద్ధరించాలి.

- ఉద్యోగులకు, ఉపాధ్యాయుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 సెప్టెంబర్

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకొని తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం (యం.ఆర్.సి) జమ్మికుంట ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి మెమోరండం జమ్మికుంట మండల విద్యాధికారి




శ్రీమతి హేమలత గారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ 2004 తర్వాత నియామకం కాబడిన ఉద్యోగులందరికీ కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నాయి. 30 సంవత్సరాలు పైన సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ అందించకపోవడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి సి.పి.ఎస్ రద్దు చేసి ఓ. పి. ఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు దబ్బెట రవీందర్, పురుషోత్తం మూర్తి, మిడుదల నాగరాజు, రజాక్, సమ్మయ్య, దేవరాజ్, విమ్ శ్రీనివాస్, మహేందర్, కరుణాకర్ రెడ్డి , రజని, వైశాలి, హరీష్,వెంకటేశ్వర్లు, తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీల అభ్యున్నతి లక్ష్యం 42% రిజర్వేషన్లు కాంగ్రెస్ చారిత్రక నిర్ణయం

- సుతారి లక్ష్మన్ బాబు మంధేన వెంకటేష్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 01

బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ చారిత్రక నిర్ణయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గం ఆమోదం తెలిపి అసెంబ్లీలో బిల్లు ఆమోదం దిశగా ముందుకు వెళ్ళడం బీసీలకు పెద్ద విజయమని అన్నారు. ఈ నిర్ణయం కోసం కృషి చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్



బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రామగుండం ఎమ్మెల్యే మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సహా మొత్తం మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.తెరాస పదేళ్ల పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, స్థానిక సంస్థలలో 34% రిజర్వేషన్‌ను 22%కు తగ్గించడం బీసీలకు పెద్ద ద్రోహమని విమర్శించారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో వచ్చిన ఆలోచనల ప్రకారమే తెలంగాణలో సమగ్ర కులగణన చేపట్టి, బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ బహుజన వ్యతిరేక విధానాలు మానుకుని, బీసీలకు నిజమైన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బీసీలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మరోసారి రుజువైందని స్పష్టం చేశారు.

## సిపిఎస్ పెన్షన్ రద్దు,ఓపిఎస్ ముద్దు జగిత్యాల టీజిఆర్ఎస్ఎ

జగిత్యాల సెప్టెంబర్ 01 జన సముద్రం జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లచ్చిరెడ్డి పిలుపు మేరకు సిపిఎస్ పెన్షన్ రద్దు,ఓపిఎస్ అమలు కొరకై హైద్రాబాద్ సుందర్య విజాన కేంద్రములో ఉద్యోగ ఆత్మగౌరవ రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఆత్మగౌరవ సభ లో ఫాల్గొన్నా జగిత్యాల జిల్లా ఉద్యోగ,ఉపాధ్యా సంఘ సభ్యులు,రాష్ట్ర ఉద్యోగ సంఘలు ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా టీజి ఆర్ఎస్ఎ అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య,అసోషియేట్ అధ్యక్షులు దుస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం,సభ్యులు రాజారాం, పెన్షర్ కట్ట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు ఈ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు

జన సముద్రం న్యూస్ .చంద్రుగొండ :



అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

## గణపతి మండపాల్లో బాంబు డిస్పోజల్ టీమ్ తనిఖీ

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్1 కరీంనగర్ జిల్లా గంగాధర



గంగాధర మండలంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గారి ఉత్తర్వుల మేరకు సోమవారం కరీంనగర్ నుండి వచ్చిన బాంబు డిస్పోజల్ టీం గంగాధర పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని గణపతి మండపాలలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బాంబులు గాని , ఇతర ఏమైనా ప్రేలుడు పదార్థాలు గానీ,అనుమానాస్పదంగా ఉన్న వస్తువులను బాంబుడిస్పోజల్ టీం చేత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో గంగాధర ASI భగవాన్ రెడ్డి మరియు బాంబు డిస్పోజల్ టీం ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న మేఘన నండూరి

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, సెప్టెంబర్ 1, మెదక్ జిల్లా:



ఈరోజు సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇక్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేఘన నందురి, రాజశేఖర్ రెడ్డి వారి సహకారంతో ఖాజాపూర్ తండా, శంకపూర్ తండాలో లలో భారీ వర్షాల్లో ఇళ్లలో వర్షం వచ్చి ఇబ్బందులు పడిన 20 కుటుంబాలకు టార్పిన్ లు మరియు దుప్పట్లు అందించడం జరిగింది ఇ కార్యక్రమం లొ ఇక్షణ ఫౌండేషన్ సహా వ్యవస్థాపకులు రాజశేఖర్ రెడ్డి,సభ్యులు కాటం రాజు, కిరణ్ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ సభ్యులు మోతిలాల్ గ్రామస్తులు బాబు నాయక్,కుమార్ నాయక్, గోవింద్ నాయక్, సీనా తదితరులు పాల్గొన్నారు

## చంద్రసేన గుప్త జయంతి సందర్భంగా వాసవి వాగ్దేవి క్లబ్ అన్నదానం

- కరీంనగర్ వాసవి వారోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో సేవా కార్యక్రమం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్1



దేశ స్వాతంత్ర్య సమరయోధుడు,హైదరాబాద్ విమోచన పోరాట యోధుడు,పేద%-%బడుగు%-%బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు స్వర్గీయ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి సందర్భంగా ఐఎన్‌పి ఆదేశాల మేరకు వాసవి వారోత్సవాల్లో భాగంగా వాసవి వాగ్దేవి క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో భవాని శంకర్ శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు రూపశ్రీ, కార్యదర్శి వజ్జల రాజమణి, కోశాధికారి గంపహారిని తో పాటు సభ్యులు చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముదిరాజ్ మహాసభ యువత జిల్లా అధ్యక్షుడిగా చందు ముదిరాజ్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1



ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా కల్వకుర్తి పట్టణానికి చెందిన చందు ఏకవంగా ఎన్నికయ్యారు. ముదిరాజ్ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చందు ముదిరాజ్ ను యువత జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన చందు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ముదిరాజ్ జాతి, యువత అభ్యున్నతి కోసం శాయశక్తులా కృషి చేస్తానని, జాతి సమస్యలపై పోరాడి, కష్టకాలంలో అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ఫిషరీస్ డైరెక్టర్ భాను చందర్ ముదిరాజ్‌తో పాటు పలు నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి పాదాలు కాళేశ్వరం నీళ్లతో కడిగిన మండల బిఆర్ఎస్ నాయకులు.

- **హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాలతో**

**జనసముద్రం న్యూస్ 02 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటితో తెలంగాణ తల్లి విగ్రహం కడిగారు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై పొంతన లేని మాటలు మాట్లాడుతూ అపహాస్యం చేస్తుందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించారు రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేయించాల్సింది పోయి ఆ నీటిని ఎలా వాడుకోవాలనే అవగాహన లేకుండా ఇన్ని రోజులు నీటితో ప్రాజెక్టులు నింపకుండా సముద్రంలో వృధాగా వదిలేశారు అసమర్థత ప్రభుత్వానికి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైన అవగాహన రహిత మాటలు మాట్లాడకూడదని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ మండల అధ్యక్షులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి, జిలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ కుమార్,సీనియర్ నాయకులు దుగ్యానికి సమ్మయ్య, చెవుల కొమురయ్య, వేముల శ్రీనివాస్, వేముల సమ్మయ్య, బోయినపల్లి దేవేందర్రావు, బాబురావు, పెద్ది తిరుపతిరెడ్డి,రవి యాదవ్,కుక్కల చంద్రయ్య, రాజయ్య, తౌటం తిరుపతి,తంగేళ్ల శ్రీనివాస్ బండి రమేష్ గూటం సమ్మి రెడ్డి గానే బోయిన రాజు, కుక్కల రాజు, దొంతి కృష్ణ రెడ్డి, శ్రీపతి సంపత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం సిబిఐ విచారణ కుట్రపూరిత చర్య:

- **జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్**



**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**
కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత చర్య అని తెలంగాణ జాగృతి నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ విమర్శించారు.కాళేశ్వరం తెలంగాణకు దిక్సూచి లాంటిదని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రాజెక్టు పై అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, మెడిగడ్డలో చిన్న సమస్యల్ని రిపేరుతో పరిష్కరించవచ్చని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణ నీటిని ఆంధ్రకు అప్పగించే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు అంజయ్య, శేఖర్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ, ఆంజనేయులు, నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బీబీనగర్ మండలం లారీ ఓనర్స్ అసోసియేషన్,ఎంప్లాయిస్ కాలనీ,శ్రీ చైతన్య హై స్కూల్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,నాయకులు రామసాని నివాస్ రెడ్డి,లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు,ఎంప్లాయ్ కాలనీవాసులు,శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం,భక్తులు పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు**

**జన సముద్రం న్యూస్ 1 సెప్టెంబర్ బిజినపల్లి**



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి యూరియా అందించడంలో విఫలం చెందిందని దీని పట్ల రాష్ట్రంలోని బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు సోమవారం మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించాల్సిన యూరియాను కేటాయించకుండా తక్కువ మోతాదులో యూరియా కేటాయించడంతో రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రోజువారీగా సహకార కార్యాలయం ముందు బారులు తీరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అనేక ఆంక్షలు పెడుతూ రెండు ఎకరాల పైన ఎంత భూమి ఉన్నా కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే ఇస్తున్నారని రెండెకరాలకు తక్కువగా ఉన్న రైతులకు యూరియా అందించడం లేదని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు యూరియా మరియు నానో లిక్విడ్ కు సబ్సిడీ ద్వారా 900 రూపాయలు అయితే బయట కేవలం ఒక బస్తా యూరియాకు 1500 రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు ప్రభుత్వం యూరియా కొరత చూపించడంతో బ్లాక్ మార్కెట్లో విపరీతంగా ధరలు పెంచి అమ్ముతున్నారని అన్నారు ఇలాంటి పరిస్థితులలో వ్యవసాయం చేయడం కూడా రైతులకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు బ్లాక్ మార్కెట్లో యూరియాను అధిక ధరలకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొంపల్లి అశోక్ మండల నాయకులు చంద్రశేఖర్ పరశురాం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వై ఆర్ ఎం కళాశాలలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**



కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఎం జూనియర్, డిగ్రీ కళాశాలలో గణేష్ నిమజ్జనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా, ఉట్టి కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి లను కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడ్ లతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు విద్యతో పాటు భగవంతుని ఆశీస్సులు పొంది విజయాలను సాధించాలని సిఐ నాగార్జున పేర్కొన్నారు. అనంతరం ఆయన ఉట్లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలికల విభాగంలో అంకిత, బాలుర విభాగంలో పవన్ ఉట్టి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ముఖ్య అతిథులను కళాశాల యాజమాన్యం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, బాలరాజ్, రామకృష్ణ, శ్రీనివాస్, ఉమేష్, శ్రీశైలం, ఇదమయ్య, హుస్సేన్, భాగ్యలక్ష్మి, శరత్, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలి

- **పంతాలు కాదు ప్రజల పక్షాన నిలవాలి**
- **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**





కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని రూ.లక్ష కోట్లు గంగలో పోశారని,ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలోని కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేసి,అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జిల్లా కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో జిల్లా కేంద్రంలో తిరుగుతూ నిరసన తెలిపారు.అనంతరం ప్రిన్స్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి, ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టి నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకులు,మండల,పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి,

- **చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1:**



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఇస్తామన్న హామీలను , వాగ్దానాలను, వెంటనే అమలు చేయాలని మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు, సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అప్పుడే మంచిగుండే అనే కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 సాధారణ ఎన్నికలలో ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయకపోవడం ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు, భీమారం మండలంలోని 11 గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దరఖాస్తు రూపంలో సేకరించాలని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజా రమేష్, కలగుర రాజకుమార్, గుడిమల్ల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ గౌడ్, రాము, జలంపల్లి తిరుపతి, భూక్య రాజకుమార్, గుడిమల్ల నరహరి, దాసరి మధునయ్య, శేఖర్, దుర్గం లాజర్, సుంకరి గోపాల్, భూక్య రాజేష్ పాల్గొన్నారు

# నీలిమ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి విశేషమైన స్పందన


**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్**



పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప మండల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన నీలిమ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ నీలిమ హాస్పిటల్ వారు పోచారంలో ఇప్పటివరకు 17 క్యాంపులు నిర్వహించినారని,ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోని అన్ని గ్రామాలలో క్యాంపులు నిర్వహించినారు.ప్రతి క్యాంపులో అనేకమంది రోగులు పాల్గొని రిజిస్ట్రేషన్ పరీక్షలే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని,గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకమైన ప్యాకేజీతో డెలివరీ చేస్తున్నారని అన్నారు.ఇలాంటి సౌకర్యం కల్పించిన నీలిమ హాస్పిటల్ అధినేత పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్,మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి,సింగిరెడ్డి సాయిరెడ్డి,పోచారం మున్సిపల్ మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి,బద్దం జగన్ మోహన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నల్లవెల్లి శేకర్ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్ భాస్కర్ గౌడ్,డాక్టర్లు వైద్య బృందం హాస్పిటల్ ఆర్గనైజర్ ఎడ్ల భరత్ రెడ్డి,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రిలో నారాయణీయము సంపూర్ణ పారాయణం.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**




భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులతో దేవస్థానం వారి సహకారంతో సెప్టెంబర్ 3,%ఁ% 4 తేదీలలో అస్మిన్ పరాత్మన్ నారాయణీయం పరివార్ వారి చే జరగనున్న పారాయణకు విశిష్ట అతిథిగా ప్రముఖ ప్రవచన కారులు డాక్టర్ అన్నదానం. చిదంబర శాస్త్రి విచ్చేయుచున్నారు. భద్రాచలం సీతా నిలయం నందు నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో భద్రపద శుద్ధ ఏకాదశి బుధవారం సెప్టెంబర్ 3వ తేదీ ఉదయం 6.00 గంటలకు శ్రీమన్నారాయ ణీయం 1036 శ్లోకములతో పారాయణం సెప్టెంబర్ 4వ తేదీ శృతి మాణిక్యాలవిశేష కంఠస్థ సంపూర్ణ పారాయణం జరుగును. అత్యంత విశిష్టమైన దైవ కార్యములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవ దానుగ్రహం పొందగలరని నిర్వాహకులు తెలియజేశారు.

# ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒకే దరఖాస్తు

**జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం**



సెప్టెంబర్ 1 సోమవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒకటే దరఖాస్తు వచ్చిందని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు అనంతరం బాదం పెల్లి గ్రామానికి చెందిన గూడెపు భూమన్న మాట్లాడుతూ గత 21. 11.2009లో పొన్కల్ శివారులోని సర్వే నెంబర్ 112/4లో. 4 గుంటల భూమిని కొనుగోలు చేశానని నా దగ్గర ఆధారాలు అన్నీ ఉన్న కొంతమంది వ్యక్తులు కావలసుకొని అప్పటినుండి నాపై కక్షతో ఆ యొక్క భూమిని పట్టా కాకుండా అవుతున్నారని నేను చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిని అని గతంలో అప్పుచేసి కొనుక్కున్న భూమిని కొంతమంది అడ్డుపడుతున్నారని ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి దరఖాస్తు ఇస్తూ ఆయన బాధను చెప్పుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్ రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు

# సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలి

- ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- పెన్షన్ అనేది ప్రభుత్వాలు వేసే బిక్ష కాదు- ఉద్యోగి హక్కు
- రాచకొండ ఉపేందర్, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ : 01

మహబూబబాద్ జిల్లా లో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా భోజన విరామ సమయంలో సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఉద్యోగులకు వేసే బిక్ష కాదని, 30 సంవత్సరాలు ప్రజలకు చేసినందుకు ఉద్యోగులకు హక్కు హక్కుగా వచ్చేదని సుప్రీంకోర్టు తెలిపిందని పేర్కొన్నారు. అలాంటి పెన్షన్ పథకం విషయంలో ప్రభుత్వాలు ఉద్యోగులకు నష్టం చేసే విధంగా సిపిఎస్, యుపిఎస్, జిపిఎస్ లాంటి కొత్త పెన్షన్ పథకాలు అమలు చేయాలని చూస్తున్నాయని అన్నారు. సిపిఎస్ అనేది ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, చనిపోయిన సిపిఎస్ ఉద్యోగులకు కనీసం ఆసరా పథకంలో వచ్చినంత పెన్షన్ కూడా రాకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర విభజన సమయంలో సిపిఎస్ రద్దు చేసుకొనే అవకాశం పిఎఫ్ ఆర్ డి ఏ చట్టం ద్వారా వచ్చినప్పటికీ గత ప్రభుత్వం సిపిఎస్ లోనే కొనసాగుతామని చెప్పి ఉద్యోగులను మోసం చేసిందని విమర్శించారు.

ఎన్నికల సమయంలో సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ర ఇంతవరకు సిపిఎస్ రద్దు విషయంలో ఒక అడుగు




కూడా ముందుకు వేయలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, కుప్పం సూర్యతేజ, బానోతు శంకర్, గిద్దె శృతి పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్.

- పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్.
- వల్బాపూర్ ముదిరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.

జనసముద్రం న్యూస్ 02 సెప్టెంబర్
ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ముదిరాజ్ యూత్ అసోసియేషన్ తరపున గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్కతుర్తి ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరు గౌతం పాల్గొని విగ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొనీ విఘ్నేశ్వర నవరాత్రి





ఉత్సవాలను ప్రజలందరిని ఏకం చేయడానికి హిందూ ధర్మాన్ని ప్రజలందరికీ తెలియజేయడానికి ఒక వేదికగా ఉపయోగ పడుతుందని ప్రజలందరూ కూడాభక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి మొక్కులు చెల్లించుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నామని అలాగే ప్రతి సంవత్సరంఇలాగేగణపతిఉత్సవాలనునిర్వహించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

ఈ మహా అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ పెద్ద మనుషులు కాంగ్రెస్ కమిటీ సభ్యులు పలు గ్రామ రాజకీయ నాయకులు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొని అన్నప్రసాధాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాత పెన్షన్ సాధన పోరాట సభకి మహబూబాబాద్ నుండి హైదరాబాదుకు తరలి వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 01

మహబూబాబాద్ పట్టణ పరిధిలో టి జి జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదులో ఆర్టీసీ కళాభవన్ భాగ్ లింగంపల్లి లో తలపెట్టిన పాత పెన్షన్ సాధన పోరాట సభకి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు. ఉద్యోగ ఉపాధ్యాయుల పాట పాలిట పెను శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో




ఈరోజు 206 సంఘాలతో ఏర్పాటు చేసిన టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాదులోని సభకు రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, ముబిన్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, వి ఎండి రఫిక్, సింగు రమేష్ ,బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి జి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదు అని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీమేరకుపాతపెన్షన్విధానాన్నిపునరుద్ధరించాలని తెలియజేశారు.

ముబిన్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫాడ్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరారు .

# న్యూ శ్రీనివాస్ నగర్,ఇందిరా నగర్ -3లో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వినతి అందజేత

- పారిశుధ్య కార్మికులు,రింగ్ పోల్స్, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరిన గంకల

జనసముద్రం న్యూస్,కప్పరాడ,
కంచర పాలెం,విశాఖపట్నం,,సెప్టెంబర్1

జీవీఎంసీ 48వ వార్డులో మౌళిక వసతులు కల్పనకు సహకరించాలని 48 వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబెర్ గంకల కవిత అప్పారావు యాదవ్ సోమవారం జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్,మేయర్పీలా శ్రీనివాస్ కు వినతి అందజేశారు. వార్డులో గల న్యూ శ్రీనివాస్ నగర్,ఇందిరా నగర్ – 3లో ఆర్థికంగా,సామాజికంగా వెనుకపడి ఉన్న వర్గాలవారికీఅందుబాటులో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు.జీవీఎంసీ 48 వ వార్డు కొండవాలు ప్రాంతం కావడంతో తక్కువ మంది పారిశుధ్య కార్మికులతో వార్డులో పారిశుధ్య సమస్య పూర్తిగా పరిష్కారం కావడం లేదని కావున



పారిశుధ్య కార్మికులను నియమించాలని,వార్డులో వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వలన చిల్లర దొంగతనాలు, ఆకతాయిల ఆగడాలు ఎక్కువ అవుతునయని రింగ్ పోల్స్, సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికకు సెక్యూరిటీ గార్డును,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రాథమికఆరోగ్య కేంద్రం వద్ద సెక్యూరిటీ గార్డ్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన జంక్షన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని వినతి అందజేశారు.ఈ విషయంపై కమీషనర్, మేయర్ సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు.

# కార్మిక పక్ష నేత ఢిల్లీ రావు

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్1

కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం కోసం నిబద్ధతగా పనిచేసి కార్మిక పక్షాన నిలబడిన నేత కామ్రేడ్ ఢిల్లీ రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు కొనియాడారు.

ఢిల్లీ రావు సంస్మరణ సభ దాబాగార్డెన్స్ లో వున్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో ఎం రాంబాబు అధ్యక్షతన జరిగింది.

ఢిల్లీ రావు చిత్ర పటానికి పార్టీ సీనియర్ కామ్రేడ్ పెతకంశెట్టి వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

జగ్గు నాయుడు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడిన వ్యక్తి ఢిల్లీ రావు అని అన్నారు. మల్కాపురం ప్రాంతం లో నివాసం ఉంటూ సెక్యూరిటీ గార్డుగా వృత్తి చేసుకొని సీఐటీయూ, యువజన సంఘం సభ్యుడు గా జాయిన్ అయ్యారని తెలిపారు. చింతర్లోవాలో యువజన సంఘాలు పెట్టి ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఎన లేని కృషి చేశారు. క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని, పార్టీ ఏది ఆదేశిస్తే అదే పాటించేవారు. అనేక ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలు ఉన్నా ఏనాడూ ప్రజాసేవకు దూరం కాలేదు. పార్టీ ఆదేశాలు మేరకు ఎక్కడికి వెళ్ళమంటే అక్కడికి వెళ్లి పనిచేసే వారన్నారు. స్టీల్ జోన్ సీఐటీయూ కార్యదర్శి బాధ్యతలు చేపట్టి పని చేశారు. గంగవరం పోర్టు, స్టీల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు నాయకత్వం వహించారు.



కార్మిక రాజ్యం రావాలి, దోపిడీ రహిత సమాజ ఆశయం కోసం పనిచేసారు. అయన ఆశయాలను ముందుకు తీసుకోనివెళ్లాలని అన్నారు. సభ లో సిపిఎం జిల్లా నాయకులు బి పద్మ, బి జగన్, బి ఈశ్వరమ్మ, బి వెంకట రావు , వి కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం గ్రామం పరిధిలో ఉన్న వాగుపై తక్షణమే బ్రిడ్జీ నిర్మించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 1




మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచానపల్లి గ్రామపంచాయతీ పీసా కమిటీ ఉపాధ్యక్షులు వేప నాగరాజ్ మాట్లాడుతూ కాచినపల్లి గ్రామపంచాయతీ కోయగూడెం గ్రామపంచాయతీ కొత్తగూడెం గ్రామపంచాయతీ ఈ మూడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వాగు భారీ వర్షాల కురవడంతో వరదలు పొంగి పొర్లడంతొ వాగు పక్కనున్న పంట పొలాల మీదుగా వెళ్తుంది రైతులు ఎవరు కూడా మోటార్ల దగ్గరికి వెళ్లరాదు పంటలు వేసిన వరి పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి పంట నష్టం ఇవ్వాలి రైతులని ప్రభుత్వం ఆదుకోవాలి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి ఈ మూడు ఈ గ్రామ పంచాయతీల రైతులు ప్రజలు వాగు దాటవద్దని ఎవరు కూడా ప్రయత్నం చేయకూడదు ఈ మూడు గ్రామపంచాయతీలకు సంబంధాలు తెగిపోయాయి ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు చర్య తీసుకొని ఇల్లందు ఎమ్మెల్యే కి ప్రభుత్వం దృష్టికి త్వరగా తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మించాలని ఈ మూడు గ్రామపంచాయతీల ఉన్నటువంటి ప్రజలందరినీ యొక్క వాగు పైన ఇబ్బందులను త్వరగా తీర్చాలని మూడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థి మూడ్ పావని కి హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ ఆధ్వర్యంలో 13516 ఆర్థిక సాయం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామానికి చెందిన ముడ్ పావని గత 20 రోజుల క్రితం విద్యను అభ్యసించడానికి బంచరాయితండ ప్రాథమిక పాఠశాలకు వెళ్తుండగా వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనగా ముడ్ పావని ఎడమ కాలు విరిగిపోయింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన మూడ్ పావని పరిస్థితిని చూసి బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్. సభ్యులు గ్రహించి మూడ్ పావని కి 13516 రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు మాట్లాడుతూ... బంచరాయితండ కోసం ఏర్పడిన హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్ బంచరాయితండ లో ఆర్థిక సోమత లేని పేదింటి వారికి, నిరుపేద విద్యార్థులకు, పేదలకు సహా సహకారం అందించడంలో మా యొక్క హెల్పింగ్ హ్యాండ్ గ్రూపు ముందు ఉంటుందని తెలిపారు. గతంలో కూడా బంచరాయితండ లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాము అని అన్నారు. ముందు ముందు ఇంకెన్నో మంచి కార్యక్రమాలు మా హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో చేస్తామని గ్రూప్ సభ్యులు తెలిపారు.

# కలెక్టరేట్ ముందు నల్ల బ్యాడ్జెస్ ధరించి ఉద్యోగుల నిరసన

జగిత్యాల సెప్టెంబర్ 01 జనసముద్రం జిల్లా స్టాఫర్

రాష్ట్ర సంఘ జేఏసీ ఆదేశాల మేరకు తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల జగిత్యాల జిల్లా అధ్యక్షులు బి.చంద్రయ్య ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినోత్సవంగా ఉద్యోగ ఐకాస నల్ల బ్యాడ్జెస్ ధరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలపడం జరిగింది.

వివిధ సంఘాల ఉద్యోగులు ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు.ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ కి ఆర్థిక సహాయం



జనసముద్రంన్యూస్:దండేపల్లి,, లక్షెట్టిపేట:సెప్టెంబర్ 01:

దండేపల్లి మండలంలోని కోర్విచెల్మ గ్రామం లో గల సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ వారికి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దసాని వేణు15,000/- రూపాయలు విరాళం గా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యంగ్ & డైనమిక్ లీడర్ ముత్తే వెంకటేష్ గ్రామ సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు సేపూరి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు మోటాపలుకుల మల్లేష్, గ్రామ సినియర్ సిటిజెన్ సభ్యులు కాంగ్రెస్ సినియర్ నాయకులు ముద్దసాని వేణును శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సినియర్ సిటిజెన్ సభ్యులు సాయిరెడ్డి జనార్ధన్ రెడ్డి, కారుకూరి బాలయ్య, కారుకూరి లచ్చన్న, చింతల శంకరయ్య, చింతం లచ్చన్న,చింతం కొమురయ్య, కట్ట ప్రతాప్ రెడ్డి, గుర్రాల నరసయ్య, చిలుకూరి భూమ్మన్న, పీర్ మహమ్మద్, ముద్దసాని రామయ్య, కారుకూరి సాంబయ్య,జూజూ రి బాపు,బోనగిరి సత్తయ్య,మరియు సినియర్ సిటిజెన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1

కల్వకుర్తి మండలంలోని మార్చల గ్రామలోని ప్రమాదంలో గాయపడిన కొత్తొల్ల చెన్నయ్య కుటుంబాని పరామర్శించి వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ చెన్నయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశాడు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య పెరుమండ్ల విజయ్ పెరుమండ్ల సురేష్ కొత్తల్ల పరశు రాములు తదితరులున్నారు



# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన నందిగం సీతారామ తిలక్ (బాబీ)



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 01

ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు లినారా చంద్రబాబు నాయుడు మరియు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ మరియు చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు లిసొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు లింగపాలెం మండలంలో నీ కలరాయనగూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన చింతలపూడి నియోజకవర్గం నాయకులు లినందిగం సీతారామ తిలక్ (బాబీ) మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

## ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
## ఒకే ఇంట్లో 19,000 పెన్షన్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబరు 01**



వికలాంగులు పెన్షన్ 15000 తల్లికి వీడియో పెన్షన్ 4000 వెరసి ఇంటిలో 19,000 వాళ్ళ కళ్ళల్లో ఆనందం ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం చంద్రబాబు సొంగ రోషన్ కుమార్ సల్లంగా ఉండాలి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్న తల్లి కొడుకులు

ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ప్రగడవరం గ్రామంలో గణేష్ ఉత్సవాలు ఊరేగింపు



**చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 01**

ప్రకడవరం సెంటర్ గౌడ్ బజారు కాపులు బజార్ రైస్ మిల్ సెంటర్ విద్యాధర కాలనీ పోస్ట్ ఆఫీస్ రోడ్డులో ప్రగడవరం యూత్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలందరూ కలిసి ఏర్పాటుచేసిన బాల గణేష్ ని ఈరోజు ఐదు రోజులు పూర్తి చేసుకొని మేళ తాళాలతో తీన్మార్ డప్పులతో పిల్లల కేరింతలతో అంగరంగ వైభవంగా స్వామివారి నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది

## భక్తిశ్రద్ధలతో గణేష్ ని మగ్నం

**(బెల్లంకొండ)( జనసముద్రం న్యూస్ )**

మండలంలోన చంద్రాజుపాలెం గ్రామంలో గుంజే గంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి గణేష్ ని ఉత్సవాలు ఘనంగా జరిగాయి అనంతరం మండలబీసీ . సెల్ అధ్యక్షుడు. గంగారావు మాట్లాడుతూ గణేశుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ దేవదేవుని మహా కృప దీవెనలు అందరిపై ఉండాలని ఆయన అన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు ఊరేగింపుతో గణేష్ ని తిరువీధుల్లో ఊరేగింపు జరిగింది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు



నంబరు ఓర్చు ఆనందు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు జనసేన వైస్ ప్రెసిడెంట్ ఏసు పాదం గ్రామం ప్రజలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలు



**(బెల్లంకొండ )(జనసముద్రం న్యూస్ )**

మండల కేంద్రమైన చంద్రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు బిసి సెల్ అధ్యక్షులు గుంజే గంగారవాద్ ఆధ్వర్యంలో గ్రామంలో వృద్ధులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇవ్వడం జరిగిందని కొత్త పెన్షన్లు ఇతంతువులకు ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా గంగారావుతో గ్రామంలో అర్హులైనవితంతు పెన్షన్లు కు ప్రాధాన్యత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్యులు ఆదేశాలు మేరకు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు పంచాయతీ సెక్రెటరీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఒంటిమిట్ట చెరువు శ్రీరామ ఎత్తిపోతల పథకం
## పునరుద్ధరణ కు నిధులు కేటాయించాలని సీఎంకు వినతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్1:**



ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత ప్రాతిపదిక పైన ఒంటిమిట్ట చెరువు పంపింగ్ హౌస్ నుండి కోటపాడు కనుమ వరకు ఇనుప గొట్టాల ద్వారా నీ రు అందించేందుకుగాను వెంటనే 11 కోట్ల రూపాయలు మొత్తాన్ని మంజూరు చేయించి రైతాంగాన్ని ఆదుకొని ఈ రబీ సీజన్ కు ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మాజీ సర్పంచ్ కొమర వెంకట నరసయ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి సోమవారం రాజంపేట పట్టణంలో హెలిప్యాడ్ వద్ద వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఏడది ఏప్రిల్ 12 తారీఖున ఒంటిమిట్ట బ్రహ్మోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రజలు చేసుకున్న విజ్ఞప్తి మేరకు టీటీడీ బోర్డు ద్వారా శాశ్వత ప్రాతిపదికపై ఒంటిమిట్ట చెరువుకు ఇనుప గొట్టాల నిర్మాణం చేపట్టి ఒంటిమిట్ట మండలంలో రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది.ఈ మేరకు తగిన నిధులు కేటాయించాలంటూ టిటిడి వారికి ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది. సీఎం ఆదేశాల మేరకు టీటీడీ వారు కొంత మొత్తాన్ని కేటాయించి ఒంటిమిట్ట చెరువు కు పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు గాను ఒక పూర్తి స్థాయి ఇంజనీరింగ్ నివేదికను ఇప్పటికే తయారు చేయడం జరిగింది. అలాగే ఒంటిమిట్ట చెరువు పూర్తి విస్తీర్ణాన్ని కొలతలు కూడా వేయడం జరిగింది. రబి సీజన్ దాటిపోతే రైతులు పంటలు సాగు చేసుకోలేరని కనుక ఈరబి సీజన్ పూర్తి కాకమునుపే ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపాలని వినతి పత్రంలో కోమరా వెంకట నరసయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సీఎం వెంటనే చెరుకు నీరు అందించే పని పూర్తి చేయాలని ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడు ఆదేశించడం జరిగింది. ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన వారిలో ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుడు మామిళ్ల ఈశ్వరయ్య ఉన్నారు.



## రాజంపేట టిడిపి ఇన్చార్జి కోడూరు ఇన్చార్జిలను కలిసిన కొమరా

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 1:**

రాజంపేట అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ బత్తల చెంగల్రాయుడు తో మరియు కోడూరు అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాధ నాయుడు తో సోమవారం రాజంపేట పట్టణంలోని సీఎం హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య. అనంతరం ఒంటిమిట్ట మండల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కొమరా వెంకట నర్సయ్య వినతి పత్రం అందించారు

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న బత్తుల నీలం రాజు

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 1:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 22వ వార్డు లోని 90వ బూత్ పరిధిలో సోమవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో 90వ బూత్ ఇంఛార్జ్ బత్తుల నీలం రాజు, మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి రక్షణకై ఉద్యమించాలి

**జనసముద్రం న్యూస్, ఉక్కునగరం,,**
**విశాఖపట్నం,సెప్టెంబర్1**




విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రభుత్వ యాజమాన్యాలు ప్రకటించిన ఈఓఐ ఉపసంహరించుకొవాలి, తద్వారా ఏర్పడే ఉపాధి రక్షణకై ఉద్యమించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. నేడు కుర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. దీనికి స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ చరిత్ర పోరాటాలతో ముడిపడి ఉందని ఆయన వివరించారు. ఆ పోరాట ఫలితంగానే నేడు దేశవ్యాప్తంగా ఉన్న పాలక ప్రతిపక్ష నాయకులు ఈ ఉద్యమాన్ని గౌరవిస్తున్నారని ఆయన అన్నారు. పాలకులు ఈ గౌరవాన్ని తగ్గిస్తూ తమ ఇష్టానుసారం ప్రజల మనోభావాలను కాల రాస్తే ప్రజల తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యాలు ప్రకటించిన ఈఓఐ రద్దు చేసే విధంగా తగిన చర్యలు చేపట్టాలని లేకుంటే ఉపాధిని కోల్పోతున్న వారి ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని ఆయన హెచ్చరించారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక శాసనసభ, పార్లమెంట్ సభ్యులు చేస్తున్న ప్రకటనల ద్వారా స్టీల్ కార్మికుల మనోభావాలను దెబ్బతీయడం అత్యంత దుర్మార్గమని ఆయన వివరించారు. యాజమాన్యం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్లాంట్ లో నేడు అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడ్డాయని దీన్ని పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని ఆయన అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ నిర్వాసితుల తమ విలువైన భూములను ఈ పరిశ్రమకు ఇచ్చే ముందు ఉపాధి దొరుకుతుందనే భరోసాతోనే ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈనాడు ఆ ఉపాధినే ప్రశ్నార్థకం చేస్తామంటే నిర్వాసితులతో పాటు కార్మిక వర్గం ఉపేక్షించదని ఆయన అన్నారు. కనుక ప్రభుత్వ యాజమాన్యాలు ప్రకటించిన ఈఓఐ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు గణపతి రెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి మణి తదితరులు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మాట్లాడితే అభివృద్ధి, ఉపాధి కల్పించే వాడినని పదేపదే చెబుతారని కానీ నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ లో అనేక లక్షల మంది నేడు ఉపాధిని కోల్పోతుంటే వారికి కనపడలేదా అని వారు ప్రశ్నించారు. ప్రజలకు ఉపాధి దూరం చేస్తున్న ప్రభుత్వ యాజమాన్య చర్యలను వారు తీవ్రంగా

విమర్శించారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యాలు అనుసరిస్తున్న విధానాలను స్వస్తి పలకాలని అలా కాని పక్షంలో వారి ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు యు రామస్వామి, పి శ్రీనివాసరాజు, వైటి దాస్, జె రామకృష్ణ, పి వి రమణమూర్తి, శ్రీనివాస్, జి ఆర్ కె నాయుడు, సిహెచ్ సన్యాసిరావు, దొమ్మేటి అప్పారావు, ఎన్ రామారావు, డివి రమణారెడ్డి కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రతినిధులు నమ్మి రమణ, మంత్రి రవి, వంశీకృష్ణ, మాజీ కార్పొరేటర్ కె విమల, ఐద్వా నాయకులు కె వేణు, జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ వి కుమార్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో యువ కార్మికులు, కార్మికులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## అవ్వ, తాతలకు ముఖ్యంగా దివ్యాంగులకు ఎప్పుడు బాసటగా ఉంటుంది
## ఉమ్మడి కూటమి ప్రభుత్వం - ఐటీడీపీ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 01**

చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గారు మరియు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ గార్ల ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.

ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్లు ఆపేసి ఈ కూటమి ప్రభుత్వం దివ్యాంగులను ఇబ్బంది పెడుతుందని ప్రతిపక్ష హోదా లేని జగన్ రెడ్డి & బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ దుష్ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తిప్పికొడుతూ సాధారణ పింఛన్లతో పాటు అర్హులైన దివ్యాంగులందరికీ ఈరోజు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని పించను దారులందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అనీష్ అన్నారు

ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముళ్లగిరి అచ్చయ్య,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కర్లపూడి రాజారత్నం, పడమటి సుబ్బారావు ,నాయకులు నక్క భాస్కరరావు,పోతురెడ్డిపల్లి జయరాజు, నక్క భూషణం,ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి కార్యదర్శి బోడ సాగర్,సురేంద్ర,పీక నాగేంద్ర,గుమ్మల్ల రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశమే.

- **దేశంలో ఎక్కడ లేనివిధంగా ఏపీలో అధిక శాతంలో పెన్షన్లు**
- **వైసిపి హయాంలో మాదిరిగా పెన్షన్ పెంపులో మోసం చేయలేదు**
- **ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంపు**
- **పెన్షన్ల విషయంలో వైసిపి దిగజారుడు రాజకీయం చేస్తుంది**
- **వైసిపి అనేది మాయ మాటల పునాదులపై స్థాపించిన పార్టీ**
- **అర్హత గల ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం**
- **రీ వెరిఫికేషన్ లో ఏ ఒక్కరికీ పెన్షన్ విషయంలో అన్యాయం జరగదు**
- **ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం**
- **వైసిపి అబద్ధ ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

**జన సముద్రం న్యూస్**
**చింతలపూడి ప్రతినిధి సెప్టెంబరు 01**

సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.

1984 మొదలైన రూ. 30తో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పెన్షన్లు ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు.

చింతలపూడి నియోజకవర్గమైన కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామంలో సోమవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ

2019నుంచి 2024వరకు సీఎంగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచి రూ 3000చేస్తానని చెప్పి, ఏడాదికి రూ 250చొప్పున పెంచారని అన్నారు. అయితే పెన్షన్ రూ 4000 చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం వెంటనే రూ 1000పెంచి నాలుగు వేల రూపాయలు చేసారని, వైసిపి మాదిరిగా మోసం చేసి, ఏడాదికి రూ 250చొప్పున పెంచలేదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పెన్షనర్లకు వివరించారు. అలాగే వికలాంగ పెన్షన్లు రూ 3000నుంచి రూ 6000, సంపూర్ణ వైకల్యం ఉంటె రూ 5000నుంచి రూ 15000చేసి, కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించిందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ చెప్పారు. అయితే రీ వెరిఫికేషన్ పేరుతొ పరిశీలించి సర్టిఫికెట్లు ఇస్తూ, ఒకవేళ ఎక్కడైనా తేడా జరిగితే మళ్ళీ అప్పీల్ చేసుకోమని అవకాశం కల్పించిన విషయం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. అయితే దీనిపై గత 15రోజులుగా పెన్షన్ పోయింది, పెన్షన్ తీశారు అంటూ వైసిపి వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.



కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం వలన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పెన్షన్ తీసేశారని వైసిపి దిగజారుడు రాజకీయం ఆడుతూ, పెన్షనర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన వైసిపి తీరుని ఎండగట్టారు.

వెరిఫికేషన్ చేసి అర్హత గల ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం పెన్సషన్ ఇస్తుందని, ఎవరికీ అన్యాయం జరగదని ఆయన స్పష్టం చేసారు. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఆయన అన్నారు. వైసిపిలో పెన్షన్లు అదనంగా పెంచలేదు సరికదా ఉన్నవి తీసేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటిపెద్ద మరణిస్తే వెంటనే అతడి భార్యకు పెన్షన్ ఇచ్చామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో మరింత రాష్ట్ర అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సీఎం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులతోపాటుకూటమినాయకులు పాల్గొన్నారు,

## గణనాధుని కృపతో వర్షాలు సంవృద్దిగా కురవాలి.


- **.రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి...**
- **అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి**

**రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**

మండలకేంద్రమైన రామాపురం లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో సోమవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక ప్రజలు, కార్యక్రమ నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికిఆయనచేతపూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి ,తీర్థప్రసాదాలుఅందించిదుస్సాలువతోసత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు.

గణనాధుని కృపతో వర్షాలు సంవృద్దిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

వినాయకచవితి ఉత్సావాల సందర్భంగా సోమవారం నాడు జెడ్ పి టి సి మాసన వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీకాంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభింపచేశారు. భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న కార్యక్రమ నిర్వాహకులను, అన్నదాన కార్యక్రమ దాత జెడ్ పి టి సి మాసన వెంకట రమణ లను శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి,వెంకట రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్





మాజీ డైరెక్టర్ ఆంజనేయులు,నాయకులు సత్యా యాదవ్, చెన్నారెడ్డి, యూత్ కేశగాని మాధవ్,జోగి శివాజీ,మద్రి నాగేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2 జనసేనాని జన్మదినాన్ని కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడును:నిమ్మనపల్లి పవన్ కుమార్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**



లక్కిరెడ్డిపల్లె సర్కిల్ నందు సెప్టెంబర్ 2 న కూటమి నాయకుల ఆధ్వర్యంలో జనసేనాని, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడతాయని జనసేన లక్కిరెడ్డిపల్లె మండలం ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ తెలియజేశాడు ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఇప్పటివరకు ఎటువంటి అవినీతి మచ్చ లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన ఆధ్వర్యంలో జనసేన లో పనిచేయడం చాలా గర్వంగా ఉందని తెలియజేశాడు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ ఆయనకు ఇచ్చినటువంటి శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడని కొనియాడారు అలాంటి నాయకుని పుట్టినరోజును కూటమి ప్రభుత్వంలో ఉన్న మనమందరం కలిసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చాడు ఈ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లె సెంటర్ నందు నాలుగు గంటల నుంచి ఐదు గంటల మధ్యలో జరుగునని తెలియజేశాడు జనసేన నాయకులు కార్యకర్తలు టిడిపి నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరాడు

# పట్లవీడు లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 1:**

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని పట్లవీడు గ్రామ పంచాయతీలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు, బీరవల్లి అక్కిరెడ్డి, పిఏసీ చైర్మన్ బోయిన చిన్న లింగయ్య, బూత్ కో ఇన్చార్జ్ షేక్ గఫూర్, గుండెబోయిన లింగారావు, షేక్ భాషా, రాచూరి రఫీ, తాటికొండ జ్యోజి రెడ్డి మరియు గ్రామ పెద్దలు, పెన్షన్ దారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన పెన్షన్ కార్యక్రమం

- బాలారం పంచాయతీ కొయ్యూరు మండలం
- బంటు లక్ష్మణ్.( టి. డి. పి) పంచాయతీ అధ్యక్షులు

**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 1**

పాడేరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈ శ్వరి ఆదేశాలు మేరకు కొయ్యూరు మండలం బాలారం పంచాయతీలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు బంటు లక్షణం ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమం జరిగింది. కొన్ని పెన్షన్లు ఆగిపోయాయి అనుకున్న వాళ్ళకు కూడ ప్రభుత్వం పెన్షన్ ఈ నెల ఇవ్వటం జరిగింది. వృద్ధులు, వితంతులు, వికలాంగులు మొదలకు పెన్షన్ దారులు



చిరునవ్వులతో పెన్షన్ అందుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు,సచివాలయం సర్వేర్ ఎల్. చంద్ర నాగుల పల్లి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమల ఆర్చి గెట్ సెంటర్లో అఖండ అన్న సమారాధన



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల ఆర్చి గేట్ సెంటర్ 12 వ వార్షికోత్సవం పురస్కరించుకుని సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసం గా నిర్వహిస్తున్నారు.సోమవారం ఉదయం గణేష్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆళ్వార్ సదనము నందు భారీ అన్న సమారాధన నిర్వహించారు 4500 మంది పైనే భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెస్సార్ ట్రస్ట్ అధినేత మొగతడకల శ్రీనివాసరావు , ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంటం స్వర్ణలత సతీష్, టిడిపి యువ నాయకుడు ఓం ప్రకాష్, టిడిపి అధ్యక్షులు పాకనాటి శేషు బాబు,మొయ్య శివకుమార్, బొండాడ సత్తిబాబు,తేలు భరత్, గణేష్ కమిటీ యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు భక్తులకు, గ్రామస్తులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీవారి సేవలో ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిశీలన సంఘం చైర్మన్ మరియు ఆముదాల వలస శాసనసభ్యులు కోన రవికుమార్ కుటుంబ సమేతంగా సోమవారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు



వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామి వారి జ్ఞాపికను అందించారు.

# ద్వారకాతిరుమల కొప్పిశెట్టి వారి సెంటర్ లో అఖండ అన్న సమారాధన.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల స్థానిక కొప్పిశెట్టి వారి సెంటర్ 4 వ వార్షికోత్సవం పురస్కరించుకుని సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసం గా నిర్వహించారు. సోమవారం ఉదయం శ్రీ విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు 3000 మంది పైనే భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల జనసేన అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, సీనియర్ నాయకులు ఇమ్మడి రత్నాజీ, టౌన్ జనసేన అధ్యక్షుడు కోట అంజిబాబు, , కోపల్లి గోపి, అరుణ, గువ్వల నాగబాబు,శ్రీ విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు భక్తులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి నిత్యాన్నదానానికి విరాళం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు సోమవారం రూపాయలు 2,01,232/-విరాళంగా అందజేశారు అందులో భాగంగా విజయవాడకి చెందిన పరిమి రంజిత్ కుమార్దంపతులు1,01,116/-, భీమవరం చెందిన టి. వెంకట రమణమూర్తి దంపతులు రూపాయలు 1,00,116/-ఆలయ ఆలయా కార్యాలయం లో జమ చేశారు ఈ సందర్భంగా దాతలకు ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి, మరియు అన్నదానం సూపర్నెంట్ కె వి ఆర్ ఎస్ కిషోర్ విరాళం బాండ్లను అందజేశారు అనంతరం దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# చెరువువీధి వరసిద్ధి వినాయకుని 20వ నవరాత్రి ఉత్సవాలు



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,సెప్టెంబర్:02**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధి లో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక 20 వ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మల్లిడి వెంకటరెడ్డి శ్రీమతి వెంకటలక్ష్మి దంపతుల మొక్కుబడి నిమిత్తం వారి మనవడుని వినాయక స్వామివారి కి ఇచ్చి తిరిగి కమిటీ వారి పాట కార్యక్రమంలో 101116(పదివేల నూట పదఆరు రూపాయలు) కి పాడుకోవడం జరిగింది.వారు పడుకున్న అమౌంట్ కమిటీ వారికి అందజేసి వారి మనవడిని కమిటీ వారి చేతులు మీద గా అందుకోవడం జరిగింది అని తెలియజేసారు...

# ఘనమైన గణపయ్య ప్రపంచ ప్రజలకు ఉపాధి కల్పన నీవయ్యా

## పల్లె,పట్నం, బస్తీ, వాడ, సిటీ.. దేశం..ప్రపంచ వ్యాప్తంగా గణనాథుడికి పూజలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2 :**

ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలో గణనాథుని ఉత్సవాల్లో ..అన్ని కుల,మతాలకు చెందిన ప్రజలు విగ్రహాల ఏర్పాటు,లడ్డు వేలం పాటలలో ముస్లిం సోదరులు సైతం పాల్గొంటున్నారు

పండగ వేళ..వ్యాపారుల మోములో చిరునవ్వులు కనబడుతున్నాయి

పూలు,పండ్లు, కిరాణా ,బట్టలు,రంగుల దుకాణాలు కళకళలాడుతున్నాయి

ట్రాక్టర్లు, ఆటో ,లారీల కు డిమాండ్ పెరిగి వారు ఉపాధి పొందుతున్నారు

ఎలెక్ట్రిసియన్, డ్రైవర్లు , వంట మనుషులకు ఉపాధి. ఎక్కువగా ఉంది

డీజే, డప్పు,షామియాన సప్లైర్లకు అధిక గిరాకీ ఏర్పడి

భజన,కోలాటం , ఆర్కెస్ట్రా, ఈవెంట్ కళాకారులకు అవకాశాలు ఎక్కువయి ఉదయం ఒకచోట సాయంత్రం ఒకచోట పనిచేస్తున్నారు

పెద్ద నగరాలలో జరిగే నిమజ్జనం వీక్షణకు తరలి వచ్చే భక్తులతో ట్రాన్స్ పోర్ట్ వాహనాలు, హొటళ్ళు,లాడ్జీలకు ఫుల్ వ్యాపారం బాగా జరుగుతుంది



అన్న దానాలు, ప్రసాదాల పంపిణీ లతో కడుపులు నింపుతున్న గణపయ్య

పండుగ వేళ దాన ధర్మాలు చేస్తున్న సామాన్య ప్రజలు

ఆటలు,పాటల పోటీలతో మానసికోల్లాసం గణపయ్య భక్తులు ప్రజలు చెందుతున్నారు ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగ జరుపుకునే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది అందువలన ప్రజలకు ఉపాధి కల్పన కూడా లక్షల కోట్లల్లో జరుగుతుంది రాజకీయ నాయకులకు సైతం ఈ పండగ ప్రజలకు చేరువ చేస్తుంది ప్రతి రాజకీయ నాయకుడు ఎక్కడో



ఒకచోట పూజలు అన్నదానాలు చేస్తున్నారు

సహపంక్తి బోజనాలతో సోదర భావం నింపుతున్న వైనం వినాయక పండక్కి చూస్తున్నాం

విగ్రహాల తయారీ కళాకారులకు చేతినిండా పని దొరుకుతుంది

ఇన్ని ప్రత్యేకతలు ,విశిష్టత లు నెలకొలుపుతున్న విఘ్నేశ్వరుడి మహత్యం ప్రజలందరికీ జీవనోపాధి ఏర్పడుతుంది అందువలన ప్రజలు సంవత్సరంలో వినాయక చవితి ఎప్పుడు వస్తుందో అని ఎదురుచూస్తూ ఉంటారు అందుకే అందరూ అనేది ఒకే మాట గణపయ్య నీ పూజకు కాదు ఏది అనర్హం

# నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద వివక్షత - భద్రతా గాలికేనా?



**జనసముద్రంన్యూస్, విజయపురి సౌత్ , సెప్టెంబర్ 1:**

నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు ఎత్తినప్పుడు అది కళ్లారాచూడాలనే తపనతో సుదూర ప్రాంతాలనుంచి వేలాది మంది ప్రజలు వస్తుంటారు. డ్యామ్ అందాలు ఒకవైపు, ప్రకృతి వైభవం మరోవైపు కలిసిన అద్భుత దృశ్యం అది. కానీ ఈ అందాలను తిలకించడమే ఒక అభిజాత వర్గానికి మాత్రమే ప్రత్యేక హక్కుగా మారిపోయిందంటే?

ప్రభుత్వం, అధికారులు "భద్రతా కారణాలు" చెబుతూ సామాన్య ప్రజలను డ్యామ్ పైకి అడుగు పెట్టనివ్వడం లేదు. కానీ ఇదే సమయంలో అక్కడ పనిచేస్తున్న కొంతమంది అధికారుల బంధువులు, స్నేహితులు, పరిచయస్తులు మాత్రం ఫోన్ కాల్ల ఆధారంగా కార్లలో డ్యామ్ పైకి వెళ్ళిపోతున్నారు.

ఈ క్రమంలో సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది గేట్ కీపర్లుగా మారి,గేట్లుతెరవడంమూయడంపనిలోమునిగిపోతూ డ్యామ్ భద్రతను రెండో స్థానానికి నెట్టేశారు.

**ఇదేనా భద్రతా విధానం?**

సామాన్య ప్రజలకు సంక్షేమం కోసం" అని చెప్పి గేట్లు మూసేయడం.

ప్రభావశీలుల కోసం మాత్రం ప్రత్యేక మార్గాలు చూపించడం. భద్రతా నిబంధనల పేరుతో ఒకరికి నిషేధం,మరొకరికిఅనుమతి ఇవ్వడం జరుగుతుంది. నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి తూటాలు పొడిచే చర్య.డ్యామ్ లాంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు వద్ద ఈ తరహా నిర్లక్ష్యం కొనసాగితే, అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?

ప్రజల కళ్లలో స్పష్టమవుతున్న ప్రశ్నలు భద్రత అంటే కేవలం మాటలకేనా?

సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది కేవలం తలుపులు తెరవడానికి నియమించబడినవారా?

సామాన్య ప్రజలు రెండో రకపు పౌరులా? భద్రతా నిబంధనలలో సమానత్వం ఉండాలి. లేకుంటే ఇవన్నీ కేవలం ప్రదర్శనకే పరిమితమై, లోపల మాత్రం వివక్షతే పరిపాలిస్తున్నదని స్పష్టమవుతుంది. నాగార్జునసాగర్ డ్యామ్ ప్రజల ఆస్తి. అది కొంతమంది అధికారుల బంధువుల ప్రత్యేక పర్యాటక కేంద్రం కాదు. డ్యామ్ భద్రతపై రాజీ పడే హక్కు ఎవరికీ లేదు. ప్రజలను ఆపుతూ, పరిచయబలం ఉన్నవారికి అనుమతులు ఇచ్చే ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలి పర్యాటకులు కోరుతున్నారు. లేకపోతే ఈ "భద్రత" అన్నది ప్రజల కళ్లలో కేవలం ఒక నాటకమే అవుతుందనీ పలువురు పర్యాటకులు అంటున్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 1**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో సోమవారం ఉదయం నుంచే సెప్టెంబర్ నెలకు సంబంధించిన "ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమ్మరావు, వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనిఅర్హులైనలబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.



అలాగే సచివాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.





# పొలాలకు సర్వే హద్దులు కొలతలు వేయండి

**-నూతన పట్టాధారు పాస్ బుక్కులు మంజూరు చేయండి**

**-తాసిల్దార్ కుందుర్పి హరిజనులు నాలుగు మేట్ల అన్నదమ్ములు వినతి.**

**-పొలాలను పరిశీలించి న్యాయం చేస్తామని తాసిల్దార్ హామీ...**



**కుందుర్పి, సెప్టెంబర్ 2, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన గ్రామంలో కుందుర్పి గ్రామ హరిజనులు నాలుగు మెట్ల అన్నదమ్ములకు పొలాలకు సర్వే హద్దులు కొలతలు వేసి, తమకు నూతన పట్టాదారు పాసుబుక్కులను మంజూరు చేయాలని తాసిల్దార్ ,డి, ఓబులేసు వారు కోరారు. సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో గ్రామంలో సర్వే నంబర్ రెవిన్యూ లో సర్వేనెంబర్, 466 లో 10.- 40 సెంట్లు, సర్వే నంబర్ 467 లో 9 .81, సెంట్లు, 4 76 - 1 లో 5.58 సెంట్లు, 476-2లో4-35 సెంట్లు, 476-3లో6-07 సెంట్లు, 477-1లో3-32 సెంట్లు, మొత్తం కుష్కి పొలం 76 -16 సెంట్లు విస్తీర్ణం పొలంను సాగు అనుభవం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ఈ పొలమునకు మా పెద్దల కాలం నుంచి నేటిదాకా సాగు అనుభవంలో ఉన్నందున, తమకు ఈ పొలాలకు వీఆర్వో సర్వే అధికారులు సర్వే కొలతలు హద్దులు చూపించి, నూతన పట్టాదార్ పాస్ బుక్కులను మంజూరు చేయాలని తాసిల్దార్ను కోరుతూ, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే లో కుందుర్పి గ్రామ హరిజనులు నాలుగు మెట్ల అన్నదమ్ములు వినతి పత్రాన్ని సమర్పించారు. తద్వారా సర్వే, వీఆర్వో ,అధికారులు ఈ పొలం పరిశీలించి వాస్తవమైతే న్యాయబద్ధంగా ఉన్న పొలాలలో సర్వే కొలతలు హద్దులు చూపించి సర్వే అధికారులతో, నూతన పాస్ బుక్ లు అర్హులకు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ డి, ఓబులేష్ హామీ ఇవ్వడంతో వారు వెను తిరిగారు.
ఈ కార్యక్రమంలో కుందుర్పి గ్రామ హరిజన, నాలుగుమేట్లు అన్నదమ్ములు పాల్గొన్నారు.




# కారంపూడి లో జరిగిన "ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ





**జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 1:**
ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్ల ను పంపిణీ చేయటమైనది.
ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**
లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు ఉదయాన్నే ఆరు గంటలు సచివాలయం సిబ్బంది సహాయంతో క్లస్టర్ ఇంచార్జ్ కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో అర్హులైన పింఛనుదారులందరికీ పంపిణీ చేయడం జరిగినది అలాగే ప్రతి పల్లె లో టిడిపి నాయకులు పాల్గొని అర్హులైన ప్రతి అవతాతకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం వలన వారి ముఖాలలో ఆనందాన్ని చూస్తున్నారు

# 10వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 1:**
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పదో వార్డు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వార్డు అధ్యక్షుడు జంధ్యాల, సత్యనారాయణ, వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ మరియు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగిందని 63వ బూతు ఇంచార్జ్, షేక్ జానీ భాషా తెలియజేశారు.



# పశువుల మంద ఆక్రమణదారులకు గ్రామపంచాయతీ వారి హెచ్చరిక

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 1:**
కత్తి సుజాత సర్పంచ్ అను నేను ఒంటిమిట్ట గ్రామపంచాయతీలోని దుకాణదారులకు తెలియజేయడమేమనగా ఒంటిమిట్ట రెవెన్యూ గ్రామము1500/b1 సర్వేనెంబర్ యందు 0.59 సెంట్లు స్థలము గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామపంచాయతీగా ఆస్తిగా ఉన్నది గ్రామపంచాయతీ స్థలం అని అక్కడ ఒక బోర్డు కూడా పెట్టడమైనది దాని చుట్టు గతంలో కూడా వేసిన ముళ్లకంచను తొలగించి రేకుల షెడ్లు వేసి బాడుగలకు ఇచ్చుకొనుచున్నారు గత కొన్ని నెలలుగా రాత్రికి రాత్రి నిర్మించుకొని పంచాయతీ కార్యదర్శి పై సర్పంచ్ అయినా మాపై దౌర్జన్యాలు చేస్తున్నారు అభివృద్ధి చెందినటువంటి ఒంటిమిట్ట ఏకశిలా నగరంలో గ్రామపంచాయతీ ఆస్తిని కాపాడుకొనుటకు ఎన్ని పర్యాయములు నోటీసులు ఇచ్చిన అక్రమ దారుల నుండి స్పందన రాలేదు కాళీ చేయలేదు శనివారం నాడు గ్రామ పంచాయతీ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బందితో కలిసి కొన్ని నిర్మాణాలను తొలగించడం అయినది మిగతా దుకాణదారులు రెండు రోజులు టైం ఇవ్వాల్సిందిగా ఒప్పంద పత్రం రాసి ఇచ్చినారు.
దుకాణదారులందరూ మంగళవారం సాయంత్రం లోపు మీ యొక్క సామానులు తీసుకుని ఖాళీ చేయవలసినదిగా తెలియజేయడమైనది బుధవారం ఉదయం 10 గంటలకు జెసిబి ద్వారా సదరు రేకుల షెడ్లను తొలగించబడును. తొలగించని వారి వస్తువులకు పంచాయతీ వారు జవాబుదారీ కాదు ఇది గ్రామపంచాయతీ హెచ్చరిక కే సుజాత సర్పంచ్ ఒంటిమిట్ట గ్రామపంచాయతీ

# ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయ భాస్కర్





**జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్1 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**
పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె విజయభాస్కర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు.
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# రెవెన్యూ సదస్సులలో పెట్టిన దరఖాస్తులు, రైతులకు చెందిన భూసమస్యలను కాలయాపన లేకుండా త్వరగా పరిష్కరించాలి

- మద్దెల దినేష్

**జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేసిన రేవన్యూ సదస్సులో జిల్లాలో చాలా మంది రైతులు వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం మీ సేవలలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సుల్లో, జిల్లా కేంద్రంలోని ప్రజా వాణి లో, స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయాలలో గత కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు ఎలాంటి పరిష్కారం కావడంలేదని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలేక్టరేట్ ఛాంబర్ లోని ప్రజావావాణిలో అదనపు కలేక్టర్ వేణు ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కారం కోసం బాధితులు వారి కుటుంబ సభ్యులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ, జిల్లా కలెక్టర్, స్థానిక మండలాల తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా అనేక విధాలుగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గొప్పగా ప్రచారం చేసి రైతంగం సమస్యలు పరిష్కరస్తామని గొప్పలు చెప్పడం జరిగిందని, గత ప్రభుత్వం ధరణి చట్టం వల్ల సరైన ఆప్షన్స్ లేక కబ్జా లో ఉన్న వారికి పట్టా పాస్



బుక్ లేక పోవడం, వారసులు మరణించిన వారి భూములను కూడా వారి కుటుంబ సభ్యుల పేర్ల పై క్రమబద్ధీకరణ చేయకపోవడం, భూమి ఎక్కువగా ఉంటే తక్కువగా, తక్కువగా ఉంటే ఎక్కువగా ఉండడం లాంటివి నమోదైనాయని, అలాగే గతంలో కొనుగోలు చేసిన భూములు పట్టా పాస్ బుక్ లలో అసైన్డ్ భూములని పడడం జరిగిందని, ఇలాంటివి భూ భారతి చట్టం ద్వారా అర్హులైన రైతులకు సవరణ చేస్తారునుకుంటే అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, దాని వల్ల రేవన్యూ సదస్సులు ఉపయోగం లేకుండా పోయిందని, అలాగే జిల్లాలో కొన్ని గ్రామాల్లో రాజకీయ నాయకుల, కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతో బ్రతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వచ్చిన వారి భూములను అక్రమంగా ఆర్ఓఆర్ చేయించుకొని రైతు బంధు తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను అక్రమంగా పొందుతూ వలస పోయిన వారికి అన్యాయం జరిగిందని, జిల్లాలో ఇంకా అనేక రకాల భూసమస్యల పరిష్కారానికి నోచుకోక బాధితులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యలను సులభంగా పరిష్కారం చేయాలనే ఆలోచనతో మేధావులతో చర్చించి భూభారతి చట్టం ప్రవేశపెట్టి దాని ప్రకారం బాధితులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుని నెలలు గడిచినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వం ఏమో భారీగా ప్రచారం చేస్తూ జులై 31, లేదా ఆగస్టు 15 లోపు భూసమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, పరిష్కారం చేయలేదని దీని వల్ల భూసమస్యల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కావున జిల్లాలో ఉన్న ప్రతి భూసమస్యలను పరిష్కరించాలని, వాటి కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా వారికి న్యాయం చేయాలని కొరామని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడుతలలో 605 మండలాలో 10,889 రేవన్యూ సదస్సులు జరగ్గ 8,27,330 దరఖాస్తులు వచ్చాయాని సమాచారం, ఇందులో కేవలం 8.53 శాతం దరఖాస్తులనే అమోదించారని, ఇందులో ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తులు 2.52 శాతమే ఉన్నాయని సమాచారం ఇక పెద్దపల్లి జిల్లాలో చూసుకుంటే వాటిని బట్టి అర్థం చేసుకోవచ్చున్నారు. అన్నం పెట్టె అన్నదాతలను అరిగోస పెట్టకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని దినేష్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.

# ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సంతాజీని ఘనంగా శాలువాతో సన్మానించిన హింగే భాస్కర్

- ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు.



**జనసముద్రం న్యూస్ 02 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి కీ ఎల్కతుర్తి భీమదేవరపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారిని సోమవారం రోజు కలిసి శాలువాతో సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుకినే సంతాజి మాట్లాడుతూ. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని రైతుకు ప్రతి విషయంలో చేదోడుగా వాదోడుగా ఉండి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్. వరికెల కిషన్ రావు, హింగే రవీందర్. కొప్పు తిరుపతి. మాధవరావు,రమేష్, రాజు,తదితరులు పాల్గొని సంతాజిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

# భారీ వర్షాలు, వరదల నష్టాలపై సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 01 కరీంనగర్**



భారీ వర్షాలు, వరదల వల్ల ఏర్పడిన నష్టాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ అలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి పాల్గొన్నారు. వర్షాలు మరియు వరదల ప్రభావాలను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

# మెడికల్ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- రాష్ట్ర మంత్రులచే మెడికల్ కళాశాలలో బాయ్స్ గర్ల్స్ హాస్టల్ భవనాల ప్రారంభోత్సవం....
- 250 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**

మహబూబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు అందరూ హాజరై రేపు జరగబోయే అభివృద్ధి పనులకు విజయవంతం చేయాలని కోరుతున్నాను.. మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హాస్టల్లో ప్రారంభోత్సవ ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని ముఖ్య అతిథులు ప్రసంగిస్తారు. గత ప్రభుత్వంలో రాజకీయాల లబ్ధి కోసం మెడికల్ కాలేజీని ఏర్పాటు ముందుకు తీసుకొచ్చారు.. కాని విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోలేదు. కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో భవిష్యత్ తరాలకు వైద్యులుగా రావాల్సిన మెడుగోలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కనీసం మెడికల్ విద్యార్థులకు తరగతి గదులు లేకపోవడం మనకు అర్థం చేసుకోవచ్చు... రేవంత్ సర్కార్ ఏర్పడ్డ తర్వాత మన పెన్నడలేని విధంగా విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుంది... అంతేకాకుండా పేద విద్యార్థుల కోసం గురుకులాల్లో డైట్ మెస్ ఛార్జింగ్ పెంచి పేద విద్యార్థుల విద్యకు పక్షపతి గా రేవంత్ సర్కార్ అండగా నిలుస్తుంది. విద్యతోనే సమ సమాజ అభివృద్ధికి జరుగుతుందని దృఢ సంకల్పంతో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందు ఉంచుతున్నారని అన్నారు.. గతంలో మెడికల్ కాలేజీలో వసతులు లేక పోవడంతో మెడికల్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం కోసమని నా వంతుగా హాస్టల్ భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయించి నా వంతుగా కృషి చేశానని.. ఇంకా అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు గత రెండు నెలల క్రితం ఏడుగురు మంత్రులు 400 కోట్ల రూపాయలతో మానుకోట అభివృద్ధికి కేటాయించి మహబూబాబాద్ నియోజకవర్గానికి పక్షపాతిగా కృషి చేస్తున్నారని అన్నారు.. మెడికల్ కళాశాల విద్యార్థులు వైద్య విద్యపై శ్రద్ధతో బాగా చదివి ఆరోగ్యకరమైన సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.. నియోజకవర్గంలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.. మానుకోట నియోజకవర్గమై దేవాలయం.. మానుకోట నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళు.. నా మనుకోటను బంగారు కోట గా తీర్చిదిద్దే బాధ్యత నాదే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైద్య అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చందుపట్ల వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సిహెచ్ అశ్విని రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపాలిటీ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ మరియు ఘట్కేసర్ రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడు చందుపట్ల వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా కు శుభాకాంక్షలు తెలియజేసిన నా మిత్రులు శ్రేయోభిలాషులు రెడ్డి సంఘం కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు జంపాల రమేష్ మాట్లాడుతూ వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించే మంచి మనసున్న నా మిత్రుడు వెంకట్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి దంపతులు సురేష్ రావు,జీ. బాబురావు,జంపాల రమేష్,సిహెచ్ అశ్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో పదో తరగతి విద్యార్థులకు మోడీ కానుకగా సైకిల్ పంపిణీ

**బండి సంజయ్ సూచన మేరకు ఘనంగా సైకిల్ పంపిణీ కార్యక్రమం.**






**జనసముద్రం న్యూస్ 02 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి పదో తరగతి విద్యార్థనీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సులభంగా పాఠశాలకు వెళ్లేందుకు చదువులో వెనుకబడకుండా ఉండేందుకు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని బండి సంజయ్ చేపట్టారు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని 20,000 మంది పదవతరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేయనున్న ప్రణాళికలో భాగంగా ఎల్కతుర్తి మండల విద్యార్థులు ఈరోజు లబ్ధి పొందారు చదువులో ఎవరూ ఆగిపోకూడదు. ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఎవరు కూడా చదువులో ఆగిపోకూడదు అనే ఉద్దేశ్యంతోనే ఈ సైకిళ్ల పంపిణీ చేపట్టాం అని పేద కుటుంబాల విద్యార్థులు ప్రయాణ సౌకర్యం పొందుతారు మంచి విద్య నేర్చుకుని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు సైకిల్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల ఎంపీడీవో విజయ్ కుమార్,ఎల్కతుర్తి మండల ఎంఈఓ సత్యనారాయణ, జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ దుర్గ భవాని, పిఎం శ్రీ టి ఎస్ ఎం ఎస్ ప్రిన్సిపాల్ స్కూల్ ఛైర్మెన్ ఆమేనా పాల్గొన్నారు .వీరితోపాటు అనుమకొండ జిల్లా కౌన్సిల్ కొడతాడు చిరంజీవి సీనియర్ నాయకులు జనగానికిష్టయ్య పెరుగు మధు మధుకర్ రావు దేవేందర్ రెడ్డి అల్లి కుమార్. శ్యామల సురేష్ రెడ్డి, ముప్పు రమేష్, కొడం రమేష్, ఉడత సూర్యనారాయణ బూర్గుల రామారావు, విద్యాసాగర్, రమణాచారి, సాంబ శివారెడ్డి పూలు కోటేశ్వర్, పోలు శివసేన, వేల్పుల శ్రీనివాస్, ఠాకూర్ సామ్సంగ్, అంబీర్ శ్రీనివాస్, కామెడీ లచ్చిరెడ్డి ఎడ్ల చిలుకూరి రమేష్, మంత్రి తిరుపతి యాదవ్, కరట్లపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లెవ్వు

- చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిల వెంకన్న



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 1:**

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని, బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎకొంతమంది వ్యక్తులు పోలీసు అధికారులు డిజె అనుమతి ఇచ్చారు అని తప్పుడు ప్రచారం జరుగుతోంది .డీజే యజమానులు గమని%శీ%చగలరనీ ఎస్సై పొదిల వెంకన్న కోరారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఈడి. (కోల్ మూమెంట్) పర్యటన,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సోమవారం రోజున సింగరేణి ఈడి, (కోల్ మూమెంట్) బి. వెంకన్న జాదవ్, (ఐఆర్టిఎస్) పర్యటించారు, పర్యటనలో కోల్ యార్డు ను, రైల్వే ట్రాక్ లైన్, ట్రాక్ హపర్ లను, రైలు ద్వారా పవర్ ప్లాంట్ కు వచ్చే బొగ్గు రవాణా మార్గాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ప్రతిరోజు నాలుగు నుండి ఐదు రేకుల బొగ్గు వచ్చే విధంగా సింగరేణి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, బొగ్గు రవాణాలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులకు సూచించారు, సింగరేణి సంస్థ నిర్మించబోయే మూడో యూనిట్ కి అనుమతులు రావడం జరిగిందని, కాబట్టి భవిష్యత్తులో ప్లాంట్ కు మరింత బొగ్గు అవసరమవుతుందని దానికి అనుగుణంగా మరో



ట్రాక్ హాపర్ ను సిద్ధం చేసుకోవాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులను ఆదేశించారు, ఒకేసారి రెండు రైలు రేకుల బొగ్గును కాళీ చేసే విధంగా, ఒకదానితో మరోదానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా నిర్మించుకోవాలని సూచించారు, డీజీఎం (సిహెచ్ పి) వివి. సుధాకర్ రెడ్డి బొగ్గు రవాణా దాని నిలువ సామర్థ్యం వంటి వివరాలను తెలియజేశారు, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంటును తనిఖీ చేసి ఫ్లై యాష్ బాటమ్ యాష్ ఉత్పత్తి వివరాలు, యాష్ అన్లోడింగ్, లోడింగ్, యాష్ సరఫరాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఇంజనీర్ (యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్) కె.వి శ్రీనివాసరావు, ఫ్లై యాష్, బాటమ్ యాష్, ఉత్పత్తి అన్లోడింగ్, లోడింగ్, ప్రక్రియ రైలు ద్వారా లోడింగ్ చేయు విధానాన్ని, ఫ్యూయల్ ఆయిల్, డిజిల్ ట్రాక్ లైన్ తనికి చేయడం, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ సందర్శించారు, ఇటీవల సేఫ్టీ అవార్డుల ప్రధానోత్సవం లో జైపూర్ సింగరేణి కర్మాల్ పవర్ ప్లాంట్ కు సోలార్ ప్లాంట్ విభాగంలో అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జీఎం కె. శ్రీనివాసులు, జీఎం (పి సి ఎస్) ఎం. నరసింహారావు, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం(ఈ %ఒ% ఎం,) మదన్మోహన్, ఏజీఎం ఎస్, శ్రీనివాస్, డీజీఎం. పంతుల, డీజీఎం (సివిల్) ఖాన్, డీజీఎం (సిహెచ్ పి) వివి సుధాకర్ రెడ్డి, డీజీఎం (ఆపరేషన్) ఎం వి వేణుగోపాలరావు, డీజీఎం (సిస్టం ఎపిసిఎన్సి) వీరబ్రహ్మం, మల్లన్న, ఎస్ ఓ టు ఈ డి, వెంకటయ్య, ఎస్ ఓ టు జి ఎం, శంకర్ పాల్గొన్నారు

# కాలేశ్వరం ప్రాజెక్టు కేసు సీబీఐకి అప్పగింతపై డిండిలో నిరసన

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 01: డిండి :-**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణలో భాగంగా దర్యాప్తు చేయడానికి సిబిఐకి కేసు అప్పగించాలని శాసనసభలో నిర్ణయించడాన్ని బిఆర్ఎస్ వ్యతిరేకిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జాతీయ రహదారిలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన



కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,సీనియర్ నాయకులు బల్ముల తిరుపతయ్య,పున్న లింగమయ్య,మూడవత్ జైపాల్,బిఆర్ఎస్వి మండలాధ్యక్షుడు గుర్రం సురేష్,పట్టణ యువజన విభాగాధ్యక్షుడు ఎండి రషీద్, ఎండి బాషీద్,గొడుగు శ్రీశైలం, మొయినుద్దీన్, బల్మూరి లక్ష్మయ్య, చంద్రయ్య గౌడ్, రామచంద్రం,ఎండి ఖలీల్, పానుగంటి దేవేందర్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలి

- ఎంపీఈఓ నారాయణ

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 1**
గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను కల్పించాలని ప్రత్యేక అధికారి ఎంపిఈవో, ఎం నారాయణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో



ఉన్న బియ్యం నిల్వలను చూశారు. వంటగదిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహ అధికారి సుధీర్ పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ సీజన్లో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా నాణ్యమైన భోజనంతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించేలా చూడాలని ఆదేశించారు.

# అఖిల భారతీయ కోలీ ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బర్ల దేవేందర్ ముదిరాజ్

- ఐక్యతతోనే హక్కుల సాధన
- అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే మనకు న్యాయం
- మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెఏసి
- మేధావులు,మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం
- బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ ను ఒప్పిద్దాం
- బర్ల దేవేందర్ ముదిరాజ్ అఖిల భరత్ కొలి ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**




**(సెప్టెంబర్.01) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్ అఖిల భారతీయ కొలీ ముదిరాజ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆదివారం రోజున సికింద్రాబాద్ పద్మని ఎలెక్ట్ హొటల్ లో జరిగిన అఖిల భారతియ్య కొలి ముదిరాజ్ సమాజ్ తెలంగాణా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న బర్ల దేవేందర్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బర్ల దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యమవుతుందని,ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారు ల దిర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్ళాలి అన్ని అన్నాడు.మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలాన్ని అన్ని అన్నారు.ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు.తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా, సర్పంచులుగా రాణించాలన్నారు. ముందుకు సాగాలన్నారు.మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, కార్యదర్శి వెంకటనారాయణ, కోశాధికారి అశోక్ రామదాస్, జాతీయ,రాష్ట్ర ఎగ్జిక్యూట్స్ నెంబర్స్, ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## జగిత్యాల జిల్లాస్థానిక సమస్యలపై వినతి పత్రం సమర్పించిన భారతీయ జనతా పార్టీ మరియు పట్టణ నాయకులు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (సెప్టెంబర్ 1)**
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మరియు పట్టణ అధ్యక్షుడు కొక్కుగంగాధర్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు జిల్లా నాయకురాలు పట్టణ నాయకురాలు వివిధ మోర్చాల మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు



# పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి..

- మున్సిపల్ అధికారులు..

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా// జమ్మికుంట సెప్టెంబర్1**
జమ్మికుంట : జీపీఎఫ్ విధానాన్ని రద్దు చేసి సిపీఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని నిరసిస్తూ విధులు సమయం పూర్తి అయ్యాక సోమవారం శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డు ఆఫీసర్ లక్ష్మీ



నారాయణలు మాట్లాడుతూ 2004 యాక్ట్ ప్రకారంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలి. సిపిస్ చేయడం వల్ల పెన్షన్ స్కీమ్ విధానాన్ని తాము కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, టీ పి బి ఓ దీపిక, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇటుక బట్టీల నిర్వహణపై ప్రజావాణిలో ఫిర్యాదు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్// జమ్మికుంట, సెప్టెంబర్ 01**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహణపై సోమవారం జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన దొగ్గల ప్రకాష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ కి ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ కు కూతవేటు దూరంలో ఉన్న మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో 401, 407, 408, 409 సర్వే నంబర్ల లో సుమారు 10 ఎకరాల



వ్యవసాయ భూమిలో జమ్మికుంట తహసీల్దార్ నుండి నాలా పర్మిషన్ తీసుకోకుండానే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమి గా మార్చకుండా ఇటుక బట్టీల నిర్వహణ చేపడుతున్న విషయంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ కి ఫిర్యాదు చేసినట్లు ప్రకాష్ తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీకి కూతవేటు దూరంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీల నిర్వహణ చేపడుతున్నప్పటికీ.. సంబంధిత ఇటుక బట్టీల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని. దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇటుక బట్టీల నిర్వాహకులకు పూర్తిస్థాయిలో అనుమతులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయానికి ఉపయోగపడే భూమిలో ఇటుక బట్టీలు నిర్వహించడం చట్ట విరుద్ధమని ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శంకర్ చెప్పారు. సంబంధిత విషయాన్ని స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి దానిపై తగు చర్యలు తీసుకుంటామని ఆర్ ఐ ఈ సందర్భంగా చెప్పినట్లు ప్రకాష్ తెలిపారు.

# రుద్రసేన వినాయక యూత్ ఆధ్వర్యంలో గణపతి మహాభిషేకం

**జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 1 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
పెద్దపల్లి మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలో రుద్రసేన వినాయక యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని స్కూల్ వద్ద గణపతి మహాభిషేకం నిర్వహించడం జరిగింది. తదనంతరం అన్నప్రసాదన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి



కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ముందుండి నడిపారు ముక్కెర వేణు , ముక్కెర శ్రీనివాస్ , ముక్కెర అజయ్ , విలాసాగరం కిరణ్ కుమార్ , వేగోళపు సతీష్ గౌడ్ తిర్రి సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధనకుంటపై మరోసారి చేపట్టిన విచారణ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 01: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని 14 వ సర్వే నంబరులో ఆక్రమణకి గురైన ధనకుంట శిఖం భూమి విషయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు సోమవారం మరోసారి తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్,నీటి పారుదల శాఖ డి.ఈ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.ఇంతకుముందు నిర్వహించిన సర్వేలో ఎఫ్టిఎల్ 7.10 ఎకరాలుగా తేలిందని నీటి పారుదల శాఖ డి.ఈ వెల్లడించగా స్థానిక రైతులు తీవ్రంగా మండిపడ్డారు. అలుగును ధ్వంసం చేసి శిఖం భూమి మొత్తం చదును చేసి కుంటలో చుక్క నీరు నిలువ లేకుండా చేసి ఆక్రమణదారులు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకున్నారని,ప్రస్తుత అలుగుగుండా గ్రామనక్షలో డొంకదారి ఉండగా,దానిని దారి మళ్లించి గండి కొట్టి కుంటలో చుక్క నీరు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం



చేశారు.అలుగు కంటే తూము ఎక్కువ ఎత్తులో ఉన్న విషయాన్ని స్థానిక రైతులు తహశీల్దార్,నీటి పారుదల శాఖ డి. ఈ ల దృష్టికి తీసుకొచ్చారు.గత ఫిబ్రవరి మరియు మార్చి నెలలలో కుంట మొత్తం పెద్ద పెద్ద యంత్రాలను ఉపయోగించి చదును చేశారని,తూము వద్ద గతంలో ఉన్న పెద్ద పెద్ద బండలను ధ్వంసం చేశారని ఈ పరిస్థితుల్లో ఎఫ్టిఎల్ ఎలా నిర్ధారణ చేస్తారని అధికారులను రైతులు నిలదీశారు.గ్రామనక్షలో 1986వ సంవత్సరం వరకు ఉన్న పహాణిలలో 25.19 ఎకరాలను శిఖం భూమిగా స్పష్టంగా పేర్కొన్నప్పటికి,నీటి పారుదల శాఖ అధికారులు ఎఫ్టిఎల్ తక్కువ విస్తీర్ణంలో ధ్రువీకరణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సుమారు 8 అడుగుల ఎత్తు ఉన్న అలుగును పూర్తిగా ధ్వంసం చేసి ప్రస్తుతం 3 అడుగులకు చేర్చారని, ప్రస్తుతం ఉన్న,ధ్వంసం అయిన అలుగును బట్టి ఎలా ఎఫ్టిఎల్ ఫిక్స్ చేస్తారని రైతులు ఖండించారు.ఆక్రమణదారుల చెర నుండి ధనకుంటను కాపాడి నీటి నిల్వకు చర్యలు తీసుకోవాలని,వరదల సమయంలో రాకపోకలకు అనువుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతులు కోరారు.అలుగు మరియు తూములను ఆక్రమణదారులు ధ్వంసం చేసిన విషయం,రెవెన్యూ రికార్డుల ఆధారంగా హైకోర్టుకి నివేదికను అందిస్తామని తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ ముత్తయ్య,రైతులు బల్మూరి కాశన్న,బల్మూరి వెంకటయ్య, బద్దెల చిన్న బచ్చులు,గొడుగు నారయ్య,కామోజి బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కాంస్య పథకం సాధించిన అఖిల్

**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట: సెప్టెంబరు01:**
పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల కళాశాల విద్యార్థి పి. అఖిల్ కాంస్య పథకం సాధించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ సీ హెచ్. మంగ ఒక ప్రకటనలో తెలిపారు.అండర్ 18 హై జంపు విభాగంలో ఆగస్టు 30,31వ తేదీల లోమహబూబ్ నగర్ లో జరిగిన 11 వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో లక్షెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థి పి.అఖిల్ కాంస్య పథకం సాధించినట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.మంగ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. కాంస్య పతకం సాధించిన పి. అఖిల్ ను ఏటీపీ తిరుమల్, పిడి. నాంపల్లి పీఈటి. రాజేష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

